IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com




Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.in
http://www.suryavastavam.in
బుధవారం | 03 జూలై 2024 | తిరుపతి
సంపుటి 1 | సంచిక 29
పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

# నీట్‌పై ఈరోజైనా చర్చించడి

## విద్యార్థుల్లో విశ్వాసం కలిగించాలి – ప్రధాని మోదీకి రాహుల్ లేఖ



**న్యూఢిల్లీ జూలై 2** (సూర్య వాస్తవం) : ప్రధాని నరేంద్ర మోదీకి ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ లేఖ రాశారు. నీట్ వ్యవహారంపై లోక్‌సభలో బుధవారం చర్చ జరిగేలా చూడాలని కోరారు. విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా నీట్ అంశంపై చర్చకు ప్రధాని మోదీ నాయకత్వం వహి స్తే సముచితంగా ఉంటుందని విశ్వసిస్తు న్నట్లు లేఖలో పేర్కొన్నారు. జూన్ 28న నీట్ వ్యవహారంపై పార్లమెంటు ఉభయ సభల్లో చర్చించాలని విపక్షాలు కోరగా.. అందుకు నిరాకరించారన్నారు. సోమవా రం కూడా ఇదే అంశంపై మళ్లీ చర్చకు అడిగిన విషయాన్ని ఈ సందర్భంగా రాహుల్ గుర్తు చేశారు. దీనిపై ప్రభుత్వంతో చర్చిస్తామని స్పీకర్ విపక్షాలకు హామీ ఇచ్చారని లేఖలో పేర్కొన్నారు. నీట్ ఆశావహుల పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేసిన రాహుల్.. ఈ వ్యవహారంపై నిర్మాణా త్మకంగా అడుగులు వేయడమే లక్ష్యంగా ముందుకెళ్లాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. 2లో

# ఇది నడిచే ప్రభుత్వం కాదు.. పడిపోయే ప్రభుత్వం

- 400 సీట్లు అన్నారు.. ఫెయిల్ అయ్యారు
- న్యాయంగా అయితే మేమే విజయం సాధించాం
- ఇవిఎంలను నమ్మే పరిస్థితి లేదన్న అఖిలేశ్ యాదవ్

2లో



## హత్రాస్ ఘటనపై విచారం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ 2లో



## ఐఏఎస్ ఆఫీసర్ల బదిలీలు

అమరావతీ, సూర్య వాస్తవం: అంధ్రప్రదేశ్ లో, చంద్రబాబు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. భారీగా ఐఏఎస్ ఆఫీసర్లను బదిలీ చేసింది.. ఈ మేరకు మంగళవారం సీఎస్ ఉత్తర్వులు జారీచేశారు. మొత్తం 12 మంది కలెక్టర్లు బదీలీ అయ్యారు. బదిలీ అయిన కలెక్టర్ల వివరాలు..
శ్రీకాకుళం కలెక్టర్ గా స్వప్నిల్ దినకర్ పుండుకర్.. పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్‌గా ఈ శ్యాం ప్రసాద్.. అనకాపల్లి కలెక్టర్‌గా కె విజయ. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్‌గా మహేష్ కుమార్ రావిరాల. పల్నాడు జిల్లా కలెక్టర్ గా అరుణ్ బాబు. నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ఓ ఆనంద్. తిరుపతి జిల్లా కలెక్టర్‌గా సలిజామల వెంకటేశ్వరరావు. అన్నమయ్య జిల్లా కలెక్టర్ గా చామకూరి శ్రీధర్. వైయస్సార్ జిల్లా కలెక్టర్ గా లోతేటి శివశంకర్. సత్య సాయి జిల్లా కలెక్టర్ గా టిఎస్ చేతన్. నంద్యాల జిల్లా కలెక్టర్ గా బి రాజకుమారి. విశాఖ జిల్లా కలెక్టర్‌గా హరేందిర్ ప్రసాద్. అంధ్రప్రదేశ్‌లో కొత్తగా కొలువుదీరిన ప్రభుత్వం కొద్ది రోజులుగా ఐఏఎస్ అధికారుల బదిలీలపై దృష్టి పెట్టింది.. దీనిలో భాగంగా ఇటీవల పలువరు ఐఏఎస్, ఐపీఎస్ లను బదిలీ చేసింది.. తాజాగా.. మరోసారి బదిలీలు చేసింది.

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన బెల్జియం బృందం



అమరావతి, **జూలై 2** (సూర్య వాస్తవం) : బెల్జియం దేశానికి చెందిన వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధుల బృందం నేడు ఏపీ రాజధాని అమరావతి విచ్చేసింది. భారత్ లో బెల్జియం రాయబారి దిదీర్ వాండెర్ హాసెల్ట్ నేతృత్వంలో వచ్చిన బెల్జియం బృందం ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబుతో భేటీ అయింది. దీనిపై సీఎం చంద్రబాబు సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "బెల్జియం రాయబారి వాండెర్ 2లో

## టీజీ ముఖ్యమంత్రిని కలిసిన ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

### –వైఎస్ రాజశేఖర్రెడ్డి 75వ జయంతికి ఆహ్వానం



తెలంగాణ, సూర్య వాస్తవం: కాంగ్రెస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో కలిశారు. 8న వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి కార్యక్రమానికి హాజరు కావాలని ఆమె ఆహ్వానించారు. ఈ సందర్భంగా షర్మిలకు సీఎం శాలువా కప్పి సత్కరించారు. పుష్ప గుచ్ఛం అందించారు. షర్మిల ఆ తర్వాత,



ప్రజాభవన్‌లో తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కను కలిశారు. ఆయనను కూడా జయంతి కార్యక్రమానికి ఆహ్వానించారు. జులై 8న విజయవాడలో వైఎస్సార్ 75వ జయంతి వేడుకలను నిర్వహించనున్నట్లు షర్మిల తెలిపారు. ఈ వేడుకలకు ఆమె పలువురు తెలంగాణకాంగ్రెస్ నేతలను ఆహ్వానిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కూడా షర్మిల ఆహ్వానించారు.

# గత ప్రభుత్వ విధానాలతో నిర్మాణరంగం కుదేలు

## -అధికారులు, మంత్రులతో సమీక్షలో సిఎం చంద్రబాబు



అమరావతి, **జూలై 2** (సూర్య వాస్తవం) : గత ప్రభుత్వ విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యల్లో ఉన్నారని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకోవాలని సిఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. ధరల పెరుగుదల వల్ల సామాన్యులు ఇక్కట్లు పడుతున్నందున ధరల నియంత్రణపైనా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో ఇసుక లభ్యత, నూతన ఇసుక పాలసీపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఇసుక, రోడ్లు, నిత్యావసర వస్తువుల 2లో

# వైసీపీ పాలనలో గ్రామాల నుంచి నిధులు మళ్లింపు తప్పితే ఇచ్చింది లేదు

## – ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



అమరావతి, **జూలై 2** (సూర్య వాస్తవం) : 'గత ప్రభుత్వ పాలనలో పంచాయతీలన్నీ నిధుల లేమితో అల్లాడాయి. పంచాయతీలకు రావాల్సిన నిధులు వాటికి సక్రమంగా రాకపోవడం ఒక ఎత్తయితే, ధర్మంగా పంచాయతీలకు చెందాల్సిన వాటాలను సైతం ఇవ్వలేదు. గ్రామాల నుంచి నిధులు మళ్ళించారు తప్ప పైసా ఇచ్చింది లేదు. మరోపక్క పంచాయతీలకు కేంద్రం నుంచి రావాల్సిన ఆర్థిక సంఘం నిధుల్ని కూడా దారి మళ్లించారు. ఫలితంగా పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం అయ్యే పరిస్థితి వచ్చింద'ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలకు వివిధ శాఖల నుంచి రావాల్సిన వాటాలను కూడా గత అయిదేళ్లుగా ఇవ్వలేదని చెప్పారు. ఇసుక సీనరేజీ, గనుల సీనరేజీ, రిజిస్ట్రేషన్ వాటాలు, లేబర్ పన్నుల వాటా అలాగే ఇతర శాఖల నుంచి కూడా పంచాయతీలకు చట్టపరంగా రావాల్సిన ఏ నిధులు గత పాలనలో అందలేదన్నారు. పంచాయతీ రాజ్ సమీక్షలు చేస్తున్నప్పుడు అధికారులు చెబుతున్న మాటలు వింటే పాలనపై గత ప్రభుత్వ నిర్లక్ష్యం చూసి వేదన కలుగుతుందన్నారు. దీనిపై క్యాబినెట్ హై లెవెల్ కమిటీ ఏర్పాటు చేసి, పంచాయతీలకు రావల్సిన నిధులపై దృష్టి పెడతామన్నారు. కాకినాడ కలెక్టరేట్ లో మంగళవారం జిల్లా అధికారులతో వివిధ శాఖలపై సమీక్షలను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేశారు. జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు సమీక్షలకు హాజరయ్యారు. సుమారు నాలుగు గంటలపాటు పవన్ కళ్యాణ్ తన పరిధిలోని శాఖలపై విడివిడిగా సమీక్షించారు. సమీక్ష అనంతరం పవన్ కళ్యాణ్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పంచాయతీలకు నిధులు అందకపోతే పనులు చేసేందుకు అవకాశం ఉండదు. కొన్ని పంచాయతీలు కార్యాలయ నిర్వహణ కూడా భారంగా మారిన పరిస్థితులు ఉన్నాయి. నిబంధనల ప్రకారం పంచాయతీలకు ఆయా పంచాయతీల్లోని జనాభాను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం నిధులు అందించాలి. 2లో

# సూర్య మహిళా నేస్తం

## అమ్మతనం తరువాత ..... అందంగా ఉండాల?



మాతృత్వం అనేది ప్రతి ఒక్కరికి కూడా ఒక వరం. ప్రతి మహిళ తల్లి కావడం కోసం ఎన్నో పూజలు, వ్రతాలు చేస్తూ ఉంటారు. అయితే తల్లి అయిన తర్వాత శరీరంతో పాటుగా అందంపై కూడా ఎంతో ప్రభావం పడుతుంది.వాటిని నియంత్రించేందుకు చాలామంది ఎన్నో రకాలుగా ప్రయత్నాలు చేస్తూ ఉంటారు. అందులో కొంతమంది యోగాలు,ఆసనాలు చేస్తూ ఉంటారు. అలాగే ఇతర రకాల మందులు సౌందర్య లేపనాలు ఇలా చాలా వాటితో ఎన్నో ప్రయత్నాలు చేస్తూ. కానీ అవి కొంతవరకు మాత్రమే ఉపశమనాన్ని కలిగిస్తాయి. ముఖ్యంగా చెప్పాలంటే.మహిళ గర్భం దాల్చిన టైం లో సాధారణంగా కనిపించినప్పటికీ,నెలలు పెరిగే కొద్దీ క్రమక్రమంగా బరువు కూడా పెరుగుతూ ఉంటారు. దీనికి కారణం ఏంటంటే. కడుపులో ఉన్న బిడ్డ కోసం పోషకాహారం తీసుకోవడం. అలాగే వైద్యుల సలహా మేరకు ఎన్నో రకాల మందులు వాడటం. బిడ్డ పుట్టిన తర్వాత తల్లి శరీరంలో ఎన్నో మార్పులు చోటు చేసుకుంటాయి. వాటిని పట్టించుకోకపోతే లావు అవ్వటం, అందంగా కనిపించకపోవడం లాంటి సమస్యలు ఎన్నో వస్తాయిఅని అంటున్నారు వైద్యులు. ముఖ్యంగా చెప్పాలంటే. అయితే తల్లికి పిల్లలు పుట్టిన తర్వాత సరైన నిద్ర అంటూ ఉండదు. ఆ తల్లి పిల్లలకు పోషిణ మరియు సంరక్షణకే టైం అంతా గడిచిపోతుంది. అలాంటి టైంలో శరీరంలో హార్మోన్లు సమతుల్యం కాకపోవటం వలన కూడా ఇలాంటి సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి అని వైద్యులు అంటున్నారు. వీటిని తగ్గించేందుకు ఎన్నో సూచనలు కూడా చేస్తున్నారు గైనకాలజిస్టు. క్లెన్సర్ తో ముఖాన్ని రోజుకు రెండుసార్లు తుడుచుకోవాలి. అలాగే కలబంద,యుకలిప్టస్ నూనెతో ఫేస్ ప్యాక్ చేసుకోవటం వలన కూడా ముఖం ఎంతో కాంతివంతంగా మెరవటంతో పాటు యవ్వనంగా కూడా కనిపిస్తారు.అలాగే పొట్ట భాగం, చేతులు,జబ్బలు లాంటి ప్రదేశాలలో కొవ్వు అనేది పేరుకుపోవడం వలన లావుగా కనిపిస్తారు..

# కాజీపేట బాలికల ఉన్నత పాఠశాలను సందర్శించిన మాజీ మంత్రి డి.ఎల్ రవీంద్రారెడ్డి

- డిఎల్‌కు తమ గోడును విన్నవించుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు
- కాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్టించుకోని స్కూల్ యాజమాన్యం
- వారం రోజులు అవుతున్నా ఇంకా ప్రైవేట్, గవర్నమెంట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతున్న విద్యార్థులు
- అన్నంలో పురుగులు, కూరలు నీళ్లచారు.
- టీచర్లకు ఫిల్టర్ వాటర్ క్యాన్లు, విద్యార్థులకు డ్రమ్ములలో పేరుకుపోయిన మురికి నీరు వాటర్
- విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక విషపూరితమైన ఆహారం తిని హాస్పిటల పాలు
- వాటర్ డ్రమ్ములలో కోతులు స్నానాలు మురికి నీరుతో పేరుకుపోయిన మురికి మట్టి
- 60 మందికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అవస్థలు





మైదుకూరు, సూర్య వాస్తవం : ఫుడ్ పాయిజన్ అయ్యి 60 మంది స్కూల్ బాలికలు రిమ్స్ కు వివిధ ప్రైవేట్ హాస్పిటల్లో గుట్టు చప్పుడు కాకుండా తరలింపు విషయాన్ని తెలుసుకున్న డియల్ మైదుకూరు నియోజకవర్గంలోని కాజీపేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల స్కూల్ ను సందర్శించిన మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి కాజీపేట లో ఉన్న గవర్నమెంట్ ప్రైవేట్ హాస్పిటల్లో విద్యార్థులను సందర్శించిన డియల్ విద్యార్థులను మరియు తల్లిదండ్రుల ను అడిగి విషయాలు తెలుసుకున్న డిఎల్ పిల్లల బాధలు చెప్పుకుంటూ బోరుణ విలపిస్తున్న తల్లిదండ్రులుకాజీపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పట్టించుకోని స్కూల్ యాజమాన్యంవారం రోజులు అవుతున్నా ఇంకా ప్రైవేట్ గవర్నమెంట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొందుతున్న విద్యార్థులుఅన్నంలో పురుగులు, కూరలు నీళ్లొచ్చారు. టీచర్లకు ఫిల్టర్ వాటర్ క్యాన్లు, విద్యార్థులకు డ్రమ్ములలో పేరుకుపోయిన మురికి నీరు వాటర్ విద్యార్థులు ఎవరికి చెప్పుకోలేక విషపూరితమైన ఆహారం తిని హాస్పిటల పాలువాటర్ డ్రమ్ములలో కోతులు స్నానాలు మురికి నీరు తో పేరుకుపోయిన మురికి మట్టి60 మందికి పైగా విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌తో అవస్థలుఉపాధ్యాయ టీచర్లు విద్యార్థులకు బెదిరింపులు ఫుడ్ పాయిజన్ అయిన విషయాన్ని ఎక్కడ బయట చెప్పకూడదు విద్యార్థులకు బెదిరింపులుస్కూల్ యాజమాన్యం పేరెంట్స్ కు ఫోన్ చేసి మీ పిల్లలను హాస్పిటల్లో చూపించుకోండి దానికి తగిన అమౌంట్ ఇస్తామని చెప్పిన యాజమాన్య నిర్లక్ష్య ధోరణి గతంలో ఈ విషయాలపై విద్యార్థులు అన్నంలో పురుగులు వస్తున్నాయి తాగే వాటర్ నీళ్ళు కలుషితంగా ఉన్నాయి కోతులు వాటర్ డ్రమ్ములోకి ఎగురు దూకుతున్నాయి అని బాలికలు తమ ఉపాధ్యాయుల టీచర్లకు విద్యార్థుల సమస్యలు ఎంత విన్నవించుకున్న ఏమి కాదులే తినండి టీచర్లకు ఏమో ఫిల్టర్ వాటర్ క్యాన్లు



నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించి కలుషితమైన నీరు ఉడికి ఉడకని పురుగుల అన్నం , ఆహారం నీళ్లు ఫుట్ పాయిజన్‌గా మారి పిల్లల ప్రాణాల మీదకి తెచ్చిపెట్టినంత ఇబ్బందిగా మారిందని వాంతులు విరోచనాలతో హాస్పిటల్ పాలైన విద్యార్థులు ఈ విషయంపై స్పందించిన మాజీ మంత్రి డిఎల్ రవీంద్రారెడ్డి మాట్లాడుతూ పేద పిల్లలు చదువుకుంటున్నటువంటి ప్రభుత్వ పాఠశాలలో ఈ విధంగా ఫుడ్ పాయిజన్ హాస్పిటల్లో ఉండడం చాలా బాధాకరమని దీనిపై చర్యలు చేపడతామని స్కూల్లో ఉన్నటువంటి పరిసరాలను పరిశీలించి స్కూల్ కు ఫిల్టర్ వాటర్ కేంద్రం ఏర్పాటు చేస్తామని హాస్పిటల్లో ఉన్న విద్యార్థులు వారి తల్లిదండ్రులతో విషయాలు తెలుసుకుని హాస్పిటల్ లో ఉన్న డాక్టర్లను విద్యార్థులు ఆరోగ్యం పై అడిగి తెలుసుకోవడం జరిగింది.

## నీట్‌పై ఈరోజైనా చర్చించడి

మొదటి పేజీ తరువాయి

నీట్ పరీక్షపై తక్షణమే దృష్టిపెట్టాల్సిన అవసరం ఉందని, ఎందుకంటే ఇది మన ఉన్నత విద్యా వ్యవస్థలో కుళ్లును బహిర్గతం చేసిందన్నారు. గత ఏడేళ్లలో 70కి పైగా పేపర్ లీకేజీలు జరిగాయని, వీటితో 2కోట్ల మంది విద్యార్థులపై ప్రభావం పడిందని పేర్కొన్నారు. లక్షలాది మంది విద్యార్థులు, వారి కుటుంబాలు ఈ అంశాన్ని పరిష్కరించేందుకు ప్రజాప్రతినిధులు ధైర్యంగా, నిర్ణయాత్మకమైన చర్యలు తీసుకుంటారని మనవైపే చూస్తున్నారని తెలిపారు. అందువల్ల పార్లమెంట్‌లో జరిగే చర్చ విద్యార్థుల్లో విశ్వాసాన్ని పెంపొందించేం దుకు తొలి అడుగుగా ఉండాలన్నారు. నీట్ అంశం తీవ్రత దృష్ట్యా బుధవారం లోక్‌సభలో చర్చకు సులభతరం చేసేలా చూడాలని అభ్యర్థిస్తున్నట్లు లేఖలో తెలిపారు.

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన బెల్జియం బృందం

హాసెల్ట్ నాయకత్వంలో వచ్చిన వాణిజ్య, పరిశ్రమల ప్రతినిధుల బృందంతో సమావేశమయ్యాను. ఏపీలో వ్యాపార వర్గాలకు అనుకూలంగా ఉండే వాతావరణాన్ని సృష్టించేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుంది. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు భారత్ సహా ప్రపంచవ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలను ఆహ్వానిస్తున్నాం" అని సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. ఈ మేరకు బెల్జియం బృందంతో సమావేశం తాలూకు ఫొటోలను కూడా చంద్రబాబు పంచుకున్నారు.

## వైసీపీ పాలనలో గ్రామాల నుంచి నిధులు మళ్లింపు తప్పితే ఇచ్చింది లేదు

అలాగే వివిధ శాఖలువారిగా వాటాలను స్థానిక పంచాయతీలకు ఇవ్వాల్సి ఉంటుంది. ఈ నిధులతోపాటు కేంద్రం నిధులు, సాధారణ నిధులు పంచాయతీలను అభివృద్ధి పథంలో నడుపుతాయి. గత వైసీపీ పాలనలో పంచాయతీలకు ఏ వైపు నుంచి నిధులు రాలేదు. ఫలితంగా గ్రామాభివృద్ధి పూర్తిగా కుంటుపడిపోయింది. కనీసం ప్రజల నుంచి ఎన్నికయిన వారికి అధికారాలను దూరం చేశారు. గత ప్రభుత్వంలో 30 వేల మంది ఆడపడుచులు అదృశ్యం అయ్యారని నేను చెప్పినా అప్పటి ప్రభుత్వం కనీసం సమీక్ష కూడా చేయలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత బీమవరానికి చెందిన ఓ తల్లిదండ్రులు తమ బిడ్డ మైనర్ అని.. ప్రేమ పేరిట తీసుకువెళ్లిపోయారని పోలీసులకు చెప్పినా పట్టించుకోలేదని నా దృష్టికి తీసుకొచ్చారు. ఆ విషయం మా దృష్టికి వచ్చిన వెంటనే విజయవాడ కమిషనర్, మాచవరం సీఐ గార్లతో మాట్లాడితే 72 గంటల్లోపే బాలిక ఎక్కడ ఉందో కనిపెట్టి తీసుకువస్తున్నారు. దీనికి పోలీసు శాఖకు అభినందనలు. ఓ తల్లి వేదనను.. గుండెతో వింటే తప్పనిసరిగా పరిష్కారం దొరుకుతుంది. ఇది గత ప్రభుత్వానికి లేదు. కనీసం ఆడబిడ్డలు అదృశ్యమయ్యారని చెబితే ఓ ప్రెస్ మీట్ కూడా పెట్టలేదు. రాష్ట్రంలో అదృశ్యం అవుతున్న ఆడబిడ్డల కోసం ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలి. దీనిని కేబినెట్ లో పెడతాం. ఒక ఆడబిడ్డ అదృశ్యం అయితే వెంటనే తల్లిదండ్రులు స్పందించాలి. ఎట్టుబడులు వస్తే రాష్ట్రానికి ఆదాయం పెరుగుతుంది. కేంద్రం వద్ద పలు శాఖలకు సంబంధించి అద్భుతమైన పథకాలు ఉన్నాయి. ప్రసాద్ స్కీం సహాయంతో ఆధ్యాత్మిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయొచ్చు. రాష్ట్రంలో అగ్రికల్చర్ టూరిజం అభివృద్ధి చేసేందుకు కూడా అవకాశాలు ఉన్నాయి. మేము పరిశీలిస్తాం" అని అన్నారు.

# ఇది నడిచే ప్రభుత్వం కాదు..పడిపోయే ప్రభుత్వం

## – ఇవిఎంలను నమ్మే పరిస్థితి లేదన్న అఖిలేశ్ యాదవ్

న్యూఢిల్లీ జూలై 2 (సూర్య వాస్తవం) : పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో భాగంగా రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరుగుతోన్న చర్చలో విపక్ష నేతలు మోదీ సర్కార్‌పై విరుచుకుపడుతున్నారు. తాజాగా ఎస్పీ అధినేత, ఎంపీ అఖిలేశ్ యాదవ్ పేపర్ లీక్, ఈవీఎంలు, అయోధ్య ఎన్నికల ఫలితాలు, ఉత్తర్‌ప్రదేశ్‌లో అవినీతి గురించి మాట్లాడారు. ఎన్నికల సమయంలో 400 సీట్లు అంటూ వారు ప్రచారం చేశారు. కానీ ప్రజలు మాకు నైతిక విజయం కట్టబెట్టారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువకాలం ఉండదని అంతా చెప్తున్నారు. వ్యక్తిగత లక్ష్యాల ఆధారంగా దేశాన్ని నడిపించలేరు' అని భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు. ఉత్తర్‌ప్రదేశ్‌లో జరుగుతోన్న అవినీతి గురించి మాట్లాడుతూ.. అభివృద్ధి పేరిట దోపిడీ జరుగుతోందన్నారు. ఒకప్పుడు తాము నిర్మించిన రోడ్లపై విమానాలు దిగాయని, కానీ ఇప్పుడు ప్రధాన నగరంలో పడవలు తిరుగుతున్నాయని ఎద్దేవా చేశారు. ఇదేం స్మార్ట్ సిటీనో అంటూ ప్రభుత్వ పథకాలపై విమర్శలు గుప్పించారు. నీట్ అవకతవకలపై మాట్లాడుతూ.. అసలు పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి? యువతకు ఉద్యోగాలు ఇవ్వొద్దనే ఉద్దేశంతో ప్రభుత్వమే ఇలాంటి చర్యలకు ఒడిగడుతోందని మండిపడ్డారు.



ఈవీఎంలపై నాకు ఎప్పుడూ నమ్మకం లేదు. మాకు 80కి80 సీట్లు వచ్చినా ఆ నమ్మకం కుదరదు. ఈవీఎంల సమస్య ఇంకా అలాగే ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. అయోధ్యలో భాజపా ఓటమి.. పరిణితి సాధించిన ఓటరు విజయమని వ్యాఖ్యానించారు. కులగణనకు మేం అనుకూలం. అలాగే అగ్నివీర్ స్కీమ్‌ను మేం ఎప్పటికీ అంగీకరించం. ఇండియా కూటమి అధికారంలోకి వస్తే.. దానిని రద్దు చేస్తాం. పంటల కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించలేదు. ఉద్యానవన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. అయోధ్యలో అసత్యంపై సత్యం గెలిచిందన్నారులోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమిదే నైతిక విజయమన్నారు. బీజేపీ నాలుగు వందల సీట్లు ఫెయిల్ అయ్యాయి. ఎన్డీఏ నడిచే సర్కార్ కాదు పడిపోయే సర్కార్ అని విమర్శించారు.గంగానదిని శుభ్రం చేయనందుకే యూపీ ప్రజలు తగిన బుద్ధి బీజేపీకి చెప్పారన్నారు. యూపీలోని నగరాలన్నీ వర్షాలకు చెరువులయ్యాయని చెప్పారు. రామమందిరంపై రాజకీయాలు చేసి బీజేపీ ఓడిపోయిందని తెలిపారు. దేశంలో పంటలకు మద్దతు ధర దక్కడం లేదని రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని చెప్పారు. పేపర్ లీకులు చేస్తూ కాలం గడుపుతున్నారని చెప్పారు. యూపీలోని 80 సీట్ల ఈవీఎంలపై తనకు నమ్మకం లేదని అఖిలేష్ యాదవ్ అన్నారు.

## హత్రాస్ ఘటనపై విచారం వ్యక్తం చేసిన రాహుల్ గాంధీ

లక్నో, సూర్య వాస్తవం: ఉత్తరప్రదేశ్ లోని హత్రాస్‌లో జరిగిన తొక్కిసలాటలో ఇప్పటివరకు 80కి పైగా భక్తులు మరణించారు. వందలాది మంది గాయాల పాలయ్యారు. హత్రాస్ ఘటనపై కాంగ్రెస్ నేత, లోక్ సభ ప్రతి పక్ష నేత రాహుల్ గాంధీ సంతాపం తెలిపారు.హత్రాస్ ఘటన చాలా బాధాకరం అన్నారు రాహుల్ గాంధీ. మరణించిన వారి కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. గాయపడినవారు త్వరలో కోలుకో వాలని కోరుకున్నారు. యూపీ ప్రభుత్వం సహాయ చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. బాధితులకు ప్రతి ఒక్కరికి మెరుగైన చికిత్స అందించాలన్నారు. గాయపడిన, బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ కార్యకర్తలు సహాయాన్ని అందించాలన్నారు.

## గత ప్రభుత్వ విధానాలతో నిర్మాణరంగం కుదేలు

మొదటి పేజీ తరువాయి

ధరల నియంత్రణపై సచివాలయంలో మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు వరుసగా సమీక్షలు నిర్వహించారు. పాలనలో మార్పు స్పష్టంగా కనిపించేలా.. అధికారులు వేగంగా పని చేయాలని తేల్చిచెప్పారు. 2014 నుంచి 2019 వరకు ఇసుక సరఫరాలో అమలు చేసిన పాలసీలను, ఆ తరువాత వైకాపా ప్రభుత్వం తెచ్చిన విధానాలను అధికారులు వివరించారు. 2016లో తెచ్చిన ఉచిత ఇసుక పాలసీ వల్ల వచ్చిన ఫలితాలు... తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం పాలసీలు మార్చడం వల్ల జరిగిన నష్టాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ విధానాలతో ఇసుక కొరత, ధరల భారంతో నిర్మాణ రంగం సంక్షోభాన్ని ఎదుర్కొందని అధికారులు తెలిపారు. ఇసుక క్వారీల నిర్వహణలో పారదర్శకత లేకపోవడం, ప్రైవేటు వ్యక్తులు, ఏజెన్సీలకు ఇసుక క్వారీలను అప్పగించడంతో సరఫరా, అమ్మకాల్లో ఇబ్బందులు వచ్చాయన్నారు. సీసీ కెమెరాలు, జీపీఎస్ ట్రాకింగ్, ఆన్‌లైన్ విధానం సరిగా లేకపోవడం వల్ల అక్రమాలు జరిగాయని వివరించారు. ప్రైవేటు ఏజెన్సీలు ఎంత మేర తవ్వకాలు జరిపాయి, ఎంత మేర అమ్మకాలు జరిపాయనే విషయంలో కూడా ఎలాంటి పరిశీలన, పర్యవేక్షణ జరగలేదని వెల్లడించారు. తక్షణం నిర్మాణ రంగానికి అవసరమైన ఇసుకను అందుబాటులోకి తేవడానికి చర్యలు తీసుకోవాలని సీఎం .. అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రోడ్లు దారుణంగా దెబ్బ తిన్నాయని చంద్రబాబు విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా పూర్తి స్థాయిలో రోడ్లను బాగు చేయడం ఒక విధానం అయితే... తక్షణం ప్రజల కష్టాలు తీర్చేందుకు రహదారులపై గుంతలు పూడ్చడం, వెంటనే మరమ్మతులు చేయాల్సిన రోడ్లపై దృష్టి సారించాలని సూచించారు. ఎన్ని కిలోమీటర్ల మేర రోడ్లు.. ఏ మేర దెబ్బతిన్నాయి అనే విషయంలో సత్వరమే నివేదికలు సిద్ధం చేయాలన్నారు.

Truth of News
సూర్య
http://www.suryavastavam.com
వాస్తవం
అమరావతి
గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# విమర్శలకు తావులేకుండా పకడ్బందీగా మెగా డీఎస్సీ

## –టెట్, మెగా డీఎస్సీపై సమీక్షలో విద్య, ఐటి మంత్రి లోకేష్

అమరావతి **జూలై** 2 (సూర్య వాస్తవం) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న మెగా డిఎస్సీని ఎటువంటి విమర్శలకు తావీయకుండా పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. టెట్, మెగా డీఎస్సీ నిర్వహణపై పాఠశాల విద్య ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ మంగళవారం సమీక్ష నిర్వహించారు. టెట్ నోటిఫికేషన్ విడుదల, మెగా డీఎస్సీ నేపథ్యంలో అధికారులతో పలు అంశాలపై చర్చించారు. టెట్, మెగా డీఎస్సీ మధ్య ఎక్కువ సమయం ఉండాలని అభ్యర్థుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి, డీఎస్సీ ఎప్పుడు నిర్వహించాలనే అంశంపై అభ్యర్థులు, విద్యార్థి, యువజన సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేయాలని సూచించారు. సిలబస్ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న తప్పుడు ప్రచారంపై మంత్రి ఆరా తీశారు. సిలబస్‌లో ఎటువంటి మార్పులు చెయ్యలేదు ఫిబ్రవరి 2024 లో ఏ సిలబస్‌తో అయితే టెట్ నిర్వహించామో అదే సిలబస్ తో జూలై 2024 లో పరీక్ష నిర్వహించబోతు న్నామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. సిలబస్ వివరాలను అందుబాటులో ఉంచామని సిలబస్ లో ఎటువంటి మార్పులు చెయ్యలేదని పాత సిలబస్‌తో టెట్ నిర్వహణ అంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం లో నిజం లేదని అధికారులు తెలిపారు. మెగా డీఎస్సీలో కొన్ని జిల్లాలకు పలువిభాగాల్లో తక్కువ పోస్టులు వచ్చాయంటూ పలువురు అభ్యర్థులు తనని కలిసిన విషయాన్ని లోకేష్ అధికారుల వద్ద ప్రస్తావించి వివరాలు అడిగారు. ప్రకాశం జిల్లాలో ఉపాధ్యాయుల పదోన్నతులపై కొంతమంది కోర్టును ఆశ్రయించారని, దీనివల్ల పోస్టులు తగ్గాయని అధికారులు వివరణ



ఇచ్చారు. అనంతపురం, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాల్లో పోస్టులకు సంబంధించి న్యాయపరమైన వివాదాలను పరిష్కరించి పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని లోకేష్ అధికారులను ఆదేశించారు. స్కూళ్ల మూసివేతకు సంబంధించి గత ప్రభుత్వం తీసుకొచ్చిన జిఓ. 117 వలన ఎటువంటి నష్టం కలిగిందన్న విషయమై సమగ్ర నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మెగా డీఎస్సీలో వయోపరిమితి సడలింపు అంశాలను అధికారులు మంత్రి దృష్టికి తేగా, దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఎన్నికలకు ముందు గత ప్రభుత్వం విడుదల చేసిన డిఎస్సీ నోటిఫికేషన్ లో దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈ డిఎస్సీలో ఫీజు మినహాయింపు ఇవ్వాలని సమావేశంలో నిర్ణయించారు.

# సమస్యల పరిష్కార వేదికగా లోకేష్ "ప్రజాదర్బార్"

## – రాష్ట్రం నలుమూలల నుంచి విన్నపాల వెల్లువ


అమరావతి **జూలై** 2 (సూర్య వాస్తవం) : గత ప్రభుత్వంలో ఐదేళ్ల పాటు సమస్యలు పరిష్కారం కాక అనేక ఇబ్బందులు పడ్డ సామాన్య ప్రజలు ప్రజా ప్రభుత్వంలో భరోసా కోరుకుంటున్నారు. అలాంటి వారి కోసం విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేష్ నిర్వహిస్తున్న "ప్రజాదర్బార్" కు మంగళగిరితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల నుంచి అనూహ్యస్పందన లభిస్తోంది. "ప్రజాదర్బార్" కు వచ్చేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు ఉండవల్లి నివాసంలో యువనేతను నేరుగా కలిసి తమ సమస్యలు చెప్పుకుంటున్నారు. ప్రతి ఒక్కరి వినతులను స్వీకరిస్తున్న మంత్రి నారా లోకేష్.. వారికి భరోసా ఇస్తున్నారు. ఆయా సమస్యలపై సిబ్బందికి అక్కడికక్కడే ఆదేశాలు జారీ చేస్తున్నారు. దీంతో సామాన్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ బదిలీ ఉత్తర్వులు పొంది, ఎన్నికల కోడ్ కారణంగా నిలిచిపోయిన ఉత్తర్వుల అమలుకు చర్యలు తీసుకోవాలని టీచర్లు నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వంలో 117 జీవో కారణంగా దూర ప్రాంతాలకు బదిలీ అయి అనేక ఇబ్బందులు పడుతున్నామని యువనేత దృష్టికి తీసుకువచ్చారు. ఎన్నికల రీత్యా ఏప్రిల్ 30న రిలీవై, మే 1న విధుల్లోకి చేరాల్సి ఉండగా... ఎన్నికల కోడ్ కారణంగా ఉత్తర్వులు అమలు కాలేదని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ.. గత ప్రభుత్వంలో ఉపాధ్యాయ బదిలీల్లో భారీ అవినీతి జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం ఉపాధ్యాయ



బదిలీలు చేపడతామని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ బదిలీల అంశంలో తాను చెడ్డపేరు తెచ్చుకోదల్చుకోలేదని స్పష్టం చేశారు.తమ కుమార్తె దివ్యాంగ పెన్షన్ ను ఎలాంటి కారణం లేకుండా గత ప్రభుత్వం తొలగించిందని, తిరిగి పునరుద్ధరించాలని మంగళగిరి నియోజకవర్గం ఉండవల్లికి చెందిన వి.సుజాత నారా లోకేష్ ను కలిసి విజ్ఞప్తి చేశారు. విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందనే కారణంతో గత ప్రభుత్వం తొలగించిన దివ్యాంగ పెన్షన్ ను పునరుద్ధరించాలని ఉండవల్లికి చెందిన కె.ఇందిర కోరారు. భర్త లేని తనకు ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మంగళగిరికి చెందిన బి.ధనలక్ష్మి విన్నవించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ భవన స్థలానికి పొజిషన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని తాడేపల్లి మండలం సీతానగరానికి చెందిన భవన నిర్మాణ కార్మికులు కోరారు. నిరుపేద అయిన తాను నర్సింగ్ చదివానని, తనకు స్టాఫ్ నర్స్ గా ఉద్యోగ అవకాశం కల్పించాలని ఉండవల్లికి చెందిన పూడి పద్మావతి కోరారు. బీటెక్ చదివిన తనకు ఉద్యోగ అవకాశం కల్పించాలని తెనాలి మండలం, ఖాజీపేటకు చెందిన సుంకర శివ వెంకట హరీష్ విన్నవించారు. తాడేపల్లి ఐవోసీ ఎదురుగా ఉన్న ఇండస్ట్రియల్ ఏరియాలో రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, మంచినీటి వసతి కల్పించాలని తాడేపల్లి ఎంఎస్ఎంఈ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కోరారు. ఆయా సమస్యల పరిష్కరానికి కృషిచేస్తానని లోకేష్ వారికి భరోసా ఇచ్చారు.

# పోలంపల్లి మునేరు డ్యామ్‌కు నిధులు మంజూరు చేయమని ముఖ్యమంత్రిని కలిసిన శాసనసభ్యులు

జగ్గయ్యపేట,(సూర్య వాస్తవం): జగ్గయ్యపేట నియోజకవర్గం, వత్సవాయి మండలం, పోలంపల్లి గ్రామ పరిధిలో సాగునీరు సరఫరా నిమిత్తం మునేరు పై సుమారు 100 సంవత్సరాలు క్రితం నిర్వహించబడిన పోలంపల్లి డ్యాం మరమ్మత్తుల నిమిత్తం



నిధులు మంజూరు కొరకు ఈరోజు జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, మాజీ ఎమ్మెల్సీ టి.డి జనార్ధన్ తో కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి వినతి పత్రం అందజేసి మునేరు డ్యాం తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టుటకు నిధులు మంజూరు చేసి ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో రైతులకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని కోరారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కి, ఖమ్మం జిల్లా కలెక్టర్ తో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని ఆదేశాలు చేయడం జరిగినది.

# శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని దర్శించుకున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు


ఇబ్రహీంపట్నం, సూర్య వాస్తవం: ఇబ్రహీంపట్నం మండలంలోని జూపూడిలో వేంచేసియున్న శ్రీ పద్మావతి, గోదా సమేత ధ్వజ యుత శ్రీ వేంకటేశ్వర స్వామివార్ల దేవస్థానం 20వ వార్షిక బ్రహ్మోత్సవములలో మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు మంగళవారం పాల్గొన్నారు. సభాసామ్రాట్, గురువరెణ్యులు "చిరావూరి" పర్యవేక్షణలో వార్షిక బ్రహ్మోత్స వములు నిర్వహిస్తున్నారు. స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీ క్రోధి నామ సంవత్సర ఉత్తరాయణ జ్యేష్ఠ బహుళ నవమి ఆదివారం ప్రారంభమైన బ్రహ్మోత్సవములు, నేడు ఏకాదశి మంగళవారం అనగా ది.02-07-2024 వరకు త్రయాహ్నిక దీక్షతో వైఖానస ఆగమ భగవత్ శాస్త్రోక్తముగా నిర్వహిస్తున్నారు.నేటి ఉదయం 5 గంటలకు స్వామివారికి సుప్రభాతసేవ, అర్చన, 7 గంటలకు నిత్యహోమము, బలిహరణ ఉదయం 8 గంటలకు చూర్ణోత్సవము, అవభృదోత్సవము (చక్రస్నానము), మధ్యాహ్నం 12 గంటలకు మహాపూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం బ్రహ్మోత్సములలో పాల్గొన్న శాసనసభ్యులు కృష్ణప్రసాదు గారికి దేవాలయ కమిటీ సభ్యులు ఆలయ మర్యాదలతో ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. భక్తులతో పాటు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏపి ఆర్థికవ్యవస్థ దా"రుణ" స్థితిలో ఉంది

## ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్

అమరావతీ, సూర్య వాస్తవం: ఏపీ ఆర్థిక పరిస్థితిపై ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉందని ఆయన వాపోయారు.గత ప్రభుత్వంపై మంత్రి పయ్యావుల ఫైర్ అయ్యారు. రాష్ట్రాన్ని అప్పు అనే వ్యసనానికి ఒక బానిసగా మార్చారు అని ధ్వజమెత్తారు. కొంతకాలం ఆ వ్యసనాన్ని ఫాలో కావాల్సిందే తప్ప మరో దారి లేదని నిస్సహాయత వ్యక్తం చేశారు. "రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. ఇది అందరికీ తెలిసిన విషయమే. అప్పులు చేయక తప్పని పరిస్థితి నెలకొంది. రాష్ట్రాన్ని అప్పు అనే వ్యసనానికి ఒక బానిసగా మార్చారు. కొంతకాలం ఆ వ్యసనాన్ని ఫాలో కావాల్సిందే. మెల్లమెల్లగాఆదాయం పెంచుకుంటూ వ్యసనానికి దూరంగా జరుపుతాము. వాస్తవ ఆర్థికస్థితిని వెల్లడించంలో అధికారుల వైఫల్యం కనిపిస్తుంది. గత టీడీపీ పాలనలో జరిగిన పనులన్నింటికీ జగన్ ప్రభుత్వం బిల్లులు చెల్లించలేదు. కోర్టు ఆదేశాలతో కొన్ని బిల్లులు చెల్లించారు. ఇంకా కొన్ని బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి" అని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.



# లైన్మాన్ వినోదరావు సేవలో అభినందనీయం

ఇబ్రహింపట్నం,సూర్య వాస్తవం: విద్యుత్ శాఖలో లైన్మెన్ గా గత 28 సంవత్సరాల నుంచి ఇబ్రహీంపట్నంలో సేవలందించి పలువురు మండలం పొందిన వినోద రావు సేవలు అభినందనీయమని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జంపాల సీతారామయ్య అన్నారు. లైన్మెన్ గా సోమవారం పదవి విరమణ చేసిన వినోద రావును దుశ్యాలువాతో సీతారామయ్య ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు మిగిలిన లైన్మెన్ లతా వినోదరావును ఆదర్శంగా తీసుకొని విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.




# జర్నలిస్టులకు టోల్ మినహాయింపు ఇవ్వాలి :ఎంపీ కలిశెట్టి

అమరావతి ప్రత్యేక ప్రతినిధి (సూర్య వాస్తవం ): ప్రభుత్వం గుర్తింపు పొందిన జర్నలిస్టులందరికీ టోల్ ఛార్జీ నుంచి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర హైవే, రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని విజయ నగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అభ్యర్థించారు. మంగళవారం ఢిల్లీలోని ఆయన కార్యాలయం లో మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టులకు టోల్ ఫీజు మినహాయింపు అమలు జరిగితే సమాజ శ్రేయస్సు కోసం మరింత నిబద్ధతతో పనిచేసేందుకు ఇది ఎంతగానో సహాయ పడుతుందన్నారు.



# అపోహలొద్దు.....విద్యాశాఖ కమిషనర్

అమరావతీ, సూర్య వాస్తవం: ఏపీలో టీచర్ పోస్టుల భర్తీకి మెగా డీఎస్సీ కంటే ముందుగా ఉపాధ్యాయ అర్హత పరీక్ష నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసిన విషయం తెలిసిందే.ఇందులో భాగంగా నోటిఫికేషన్, ఇన్ఫర్మేషన్ బులిటెన్, షెడ్యూల్, సిలబస్ తదితర వివరాలు ఇప్పటికే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేష్ కుమార్ వెల్లడించారు. అయితే, టెట్ (జులై) పరీక్షకు పాత సిలబస్ ఉంచినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోందని, ఇది వాస్తవం కాదన్నారు. దీనిపై అభ్యర్థులు ఎలాంటి అపోహలకు గురికావొద్దని సూచించారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో నిర్వహించిన ఉపాధ్యాయ అర్హత పరీక్షకు నిర్ణయించిన సిలబస్‌నే ప్రస్తుత టెట్‌కు కూడా నిర్ధారించినట్లు తెలిపారు. అందువల్ల దాన్నే వెబ్‌సైట్‌లో అభ్యర్థులకు అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. ఈ సిలబస్ ఆధారంగానే అభ్యర్థులు పరీక్షకు సన్నద్ధం కావాలని సూచిస్తూ ఓ ప్రకటన విడుదల చేశారు.

# యువతి మిస్సింగ్ కేసును ఛేదించిన బెజవాడ పోలీసులు

విజయవాడ, సూర్య వాస్తవం: దాదాపు 9 నెలల తరువాత, మిస్సఅయిన యువతి ఆచుకీ లభ్యమైంది.తమ కుమార్తె కనిపించడం లేదని ఇటీవల భీమవరంకు చెందిన శివ కుమారి పవన్ కళ్యాణ్ కి పిర్యాదు చేసింది. యువతి మిస్సింగ్ కేసు వ్యవహారంలో సీఐతో స్వయంగా ఫోన్ చేసి పవన్ కళ్యాణ్ స్వయం గా మాట్లాడారు.విజయవాడ రామవరప్పాడుకు చెందిన యువకుడుతో జమ్మూలో ఉన్నట్లు గుర్తించి ఇద్దరినీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. జమ్మూ నుంచి ఇద్దరినీ స్పెషల్ టీం విజయవాడకి తీసువస్తున్నారు.పవన్ కళ్యాణ్ ఆదేశాలతో యువతి మిస్సింగ్ కేసుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిన నగర పోలీసు కమిషనర్ ఎట్టకేలకు త్వరగతిన కేసును చేదించింది.



# కత్తి నరసింహా రెడ్డి మాజీ ఎమ్మెల్సీని ఆత్మీయతతో మాట్లాడిన నేటి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్



అమరావతి **జూలై** 2 (సూర్య వాస్తవం) : మంగళవారం మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి మరియు ఎస్టీయు నేతలు ఉండవల్లి లో మానవ వనరుల అభివృద్ధి శాఖ (విద్యాశాఖ) మంత్రి వర్యులు నారా లోకేష్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలు విద్యారంగ సమస్యలను వారి దృష్టికి. తీసుకొని వెళ్ళగా.. ఓపిగ్గా కలివిడిగా .. పలు విషయాలపై చర్చించడంతో పాటు విద్యార్థి భవిషత్తు కేంద్రంగా పాఠశాలను అభివృద్ధి చేద్దామని ఇందుకు ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలూ తీసుకొంటామని చెప్పడం సంతోషాన్ని కలిగించింది. 100 రోజుల్లో అన్ని అంశాలపై క్షుణ్ణంగా అధ్యయనం చేశాక శాశ్విత, పారదర్శక నిర్ణయాలతో ముందుకు సాగుతామని విద్యాభివృద్ధికి అందరి సహకారం కోరతామని తెలియజేయడం శుభపరిణామం. నారా లోకేష్ స్వగృహంలో గదిలోనికి వెళ్ళగానే... మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహా రెడ్డి ని ఆప్యాయంగా ఆలింగణంతో పలకరించి.... యోగ క్షేమాలు,వారి ఆరోగ్యం గురించి తెలుసుకోవడం.. వచ్చిన వారి అందరినీ పరిచయం చేసుకోవడం...ఆ ఆప్యాయత పలకరింపుల నుండి తేరుకోకముందే.... గురువు ... చెప్పులు బయటే.. వదలి వచ్చారా అని పరిశీలించి.. ఐతే నేను వదిలేస్తాను... అని చెప్పి వదిలేసి .. అందరితో... మరియు ఒక్కొక్కరితో... ఫోటో దిగడం వారికి మళ్లీ .. నమస్కారం .చేయాలనిపించింది.

–కత్తి నరసింహా రెడ్డి

## పద్మశాలీయ కళ్యాణ మండపంలో ఉచిత నోటు పుస్తకాల పంపిణీ




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం): స్థానిక పద్మశాలీయ కళ్యాణ మండపంలో మంగళవారం పద్మశాలీయ అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు 12వ వార్షిక ఉచిత నోటుపుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పిల్లలను అభ్యుదయ సంఘం నాయకులు తమ పిల్లలుగా భావించి వారందరికి ఉచితంగా నోటు పుస్తకాలు, విద్యాసామాగ్రి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. భవిష్యత్ లో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలను చేయాలని ఆకాక్షించారు. మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విలువైన సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ బంగారు భవిష్యతు బాట వేసుకోవాలన్నారు. పద్మశాలీయ కార్పొరేషన్ మాజీ చైర్మన్ జింకా విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలని, వినయం, సంస్కారం, నైతిక విలువలు అలవరచుకోవాలన్నారు. ఉన్నత మైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని చేరేవరకు కష్టపడాలన్నారు. పద్మశాలీయ అభ్యుదయం సంఘం అధ్యక్షుడు వద్ది నరసింహులు మాట్లాడుతూ పద్మశాలీయ దాతలు అందించిన సహకారంతో సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని వారికి ధన్యవాదాలు తెలిపారు. పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో రూ.5 లక్షలతో విద్యాసామాగ్రి పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలోని 30 ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న 1718 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 3 నోటు పుస్తకాలు, జామెంట్రీబాక్స్, పరీక్ష అట్ట, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు 155 మందికి ఒక్కొక్కరికి 6 నోటుపుస్తకాలు, పరీక్ష అట్ట అందించారు. కార్యక్రమంలో అఖిలభారత పద్మశాలీసంఘం కార్యదర్శి నందం లక్ష్మణకుమార్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నా సాయికృష్ణ, పట్టణాధ్యక్షుడు అగ్గారపు శ్రీనివాసులు, అభ్యుదయ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు సాధు అశోక్, చెన్నా వెంకట చంద్రబాబు. ప్రధాన కార్యదర్శి వద్ది నాగరాజు, కోశాధికారి అవ్వారు శ్రీనివాసులు, కోట సంజీవకుమార్. భోగా ఆనంద్, జింకా రమేష్, చెన్నా వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

## పిఎంఎజెఏవై పథకం క్రింద రైతులకు టార్పాలిన్, నీటి డ్రమ్ముల పంపిణీ



శాంతిపురం జూలై 2 సూర్య వాస్తవం : మండల పరిధిలోని అబకలదొడ్డి గ్రామపంచాయతీ కార్యాలయంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ చేతుల మీదుగా పిఎంఎజెఏవై పథకం క్రింద రైతులకు టార్పాలిన్ డ్రమ్ములను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో చేస్తున్న ప్రకృతి వ్యవసాయం ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయం అన్నారు. కుప్పం నియోజకవర్గంలో అధిక శాతం సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న రైతులు ఉన్నారని అన్నారు.పిఎంఎ జెఏవై పథకం క్రింద ప్రకృతి వ్యవసాయం చేస్తున్న ఎస్ సి రైతులకు వంద శాతం రాయితీ పై 18ఐ24 అడుగుల టార్పాలిన్ లు,ప్లాస్టిక్ డ్రమ్ములను ల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పిఎంఏజెఏవై కింద జిల్లాలో 1,205 మంది రైతులు లబ్ధిదారులు గా ఎంపిక కాగా కుప్పం నియోజకవర్గంలో 518 మంది రైతులు ఎంపికయ్యారని,ఇందులో రూ.5 వేలు విలువైన 2 టార్పాలిన్ లు, రూ.1,830 విలువైన 200 లీటర్ల డ్రమ్ ఒకటి, రూ.1,020 విలువైన డ్రమ్ ఒకటి జిల్లా కలెక్టర్, ఎం ఎల్ సి,జెసి చేతుల మీదుగా మహిళా రైతులకు పంపిణీ చేశారు.చాలా గ్రామాలలో యంత్రాలు, రసాయనాలు లేని ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారన్నారు. వీరు ఆవు పేడ, గోమూత్రం, ఇతర ప్రకృతి సంభంధమైన ఎరువులను తయారు చేసుకుని సేంద్రీయ విధానంలో పంటలు పండిస్తున్నారన్నారు. ఈ పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన ఆరోగ్యం, జీవన విధానం ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నప్పుడు వచ్చే చిన్నపాటి సమస్యలను అవగాహన ద్వారా అధిగమించి కొనసాగించాలని, తోటి రైతులకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఈ తరహా విధానం ద్వారా రైతులకు ఆదాయం పెరుగుతుందని సేంద్రీయ వ్యవసాయానికి అవసరమైన సహాయం జిల్లా యంత్రాంగం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమం లో విశ్వనాథ్ నాయుడు, ఉదయ్ కుమార్, విజయరామిరెడ్డి,సింగిరి శ్రీనివాసులు, చంద్ర శేఖర్, రమేష్, బాలసుబ్రమణ్యం, వెంకటేష్, మురళి, నవీన్, శ్రీనివాస్ రెడ్డి, అనసూయ, శ్యామలమ్మ, సుగుణమ్మ మరియు పలువురు నాయకులు మహిళా రైతులు పాల్గొన్నారు.

## గ్రామ వీధులకు సూచిక బోర్డు ఏర్పాటు



సిద్దవటం సూర్య వాస్తవం : సిద్దవటం మండలంలోని మాధవరం-1 గ్రామపంచాయతీ ప్రధాన రహదారి పక్కన ఉన్న గ్రామ వీధులకు సూచిక బోర్డులు ఏర్పాటు చేశామని సిద్దవటం ఎస్సై పెద్ద ఓబన్న అన్నారు. మండలకేంద్రమైన సిద్దవటం స్థానిక పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎవరైనా సమస్యల పైన ఫిర్యాదు చేస్తే సులువుగా ఉండేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మాధవరం-1 గ్రామానికి చెందిన దాతల సహకారంతో సూచిక బోర్డులను ఏర్పాటు చేశామన్నారు. రాత్రి వేళలో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే వెంటనే సమాచారం తెలపాలని ఎస్సై తెలిపారు.

## కృషి విజ్ఞాన కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన



శాంతిపురం , సూర్య వాస్తవం: మండల పరిధిలోని కర్లగట్ట పంచాయతీ తంబిగానిపల్లి రెవిన్యూ (సర్వే నెంబరు 66) చెత్త గుట్టలో కేంద్ర ప్రభుత్వం ద్వారా కృషి విజ్ఞాన కేంద్రం (జీకే వికె) ఏర్పాటుకు భూ సేకరణ కోసం ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, అధికారులు మంగళవారం స్థల పరిశీలన చేశారు.కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తలు రైతులకు వ్యవసాయ అనుబంధ రంగాల్లో పరిజ్ఞానాన్ని అందించి పంట ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంపొందించడంలో కీలకపాత్ర పోషిస్తున్నారని పంట ఉత్పత్తి సామర్థ్యాని పెంపొందించడమే కాకుండా జిల్లాలోని రైతుల సాంఘిక, ఆర్థిక అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నాయని ఎమ్మెల్సీ కంచర్ల తెలిపారు. రైతులకు నూతన వంగడాలను పండించి అందించడమే కాకుండా క్షేత్ర పరిశీలనలు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం, పత్రిక మాధ్యమాల ద్వారా సలహాలు, సూచనలు అందించడం ద్వారా రైతులకు సేవ చేస్తున్నారన్నారు. నూతన వ్యవసాయ పద్ధతులను రైతులకు నేర్పుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు, జాతీయ వ్యవసాయ అధికారులు, నేతలు సత్యేంద్ర శేఖర్, శాంతారామ్, విజయరామ్ రెడ్డి,ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, ఆర్ ఎస్ మణి, రుద్రప్ప, గిరిధర్, రమేష్ మరియు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉనికిని కాపాడుకునేందుకే ప్రవీణ్ వ్యాఖ్యలు




ప్రొద్దుటూరు, (సూర్య వాస్తవం) : ఉనికిని కాపాడుకునేందుకే ప్రవీణ్ వ్యాఖ్యలు చేస్తున్నాయని టిడిపి నాయకులు నల్లబోతుల నాగరాజు, కామిశెట్టి బాబు తెలిపారు. మంగళవారం వారు స్థానిక నెహ్రూ రోడ్డులో వారు విలేఖరువ సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికారులను బెదిరింపు ధోరణితో మాట్లాడటం కేవలం ఉనికిని కాపాడుకునేందుకే అని వివరించారు. గత ఎన్నికల సమయంలో ప్రొద్దుటూరు, కోగటంలో ప్రవీణ్ కుమార్ రెడ్డి, ఆయన బంధువర్గం ఏ పార్టీకి మద్దతుగా పనిచేశారో తెలపాలని, ఏ పార్టీకి వ్యతిరేకంగా పనిచేశారో అందరికి తెలుసన్నారు. టిడిపి గెలవడంతో ఏ ఎండకా గొడుగులా టిడిపి లో వున్నట్లు ఉనికిని కాపాడుకొనే వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. టిడిపి బిసి నాయకులు నందం సుబ్బయ్య హత్య కేసులో అసలైన నిందితులకు శిక్ష పడేలా ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ప్రవీణ్ విషయమై త్వరలో అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ తలారి పుల్లయ్య, జనసేన నాయకులు జిలానీ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి అనుచరుల వీరంగం



కాకినాడ, సూర్య వాస్తవం: కాకినాడ (సాంబమూర్తి నగర్): కాకినాడలో వైకాపా మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి అనుచరులు వీరంగం సృష్టించారు. కాకినాడ గుడారిగుంటలో ద్వారంపూడి ప్రధాన అనుచరుడైన బల్లా సూరిబాబు రెండు అంతస్తుల భవనం నిర్మించారు.అనుమతి లేకుండా ఈ నిర్మాణం చేపట్టినట్లు నగర పాలక టౌన్ ప్లానింగ్ అధికారులు గుర్తించి అక్కడికి వచ్చారు. దీంతో పోలీసులు, అధికారులు.. ద్వారంపూడి అనుచరులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. ద్వారంపూడి కూడా ఘటనా స్థలికి చేరుకుని అధికారులను అడ్డుకున్నారు. ఈ క్రమంలో తోపులాట జరగడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. టౌన్ ప్లానింగ్ అధికారి, మాజీ ఎమ్మెల్యే కాసేపు చర్చలు జరిపారు. అనంతరం అక్కడి నుంచి ద్వారంపూడి వెళ్లిపోయారు. ఈ క్రమంలో బల్లారి సూరిబాబు.. తెదేపా నాయకులను తీవ్రమైన పదజాలంతో దూషించారు. వచ్చేది మా ప్రభుత్వమే అంతు చూస్తానంటూ వీరంగం వేశారు. స్పెషల్ పోలీసులు కూడా రంగంలోకి దిగి ద్వారంపూడి అనుచరులను అక్కడి నుంచి చెదరగొట్టారు. అనంతరం టౌన్‌ప్లానింగ్ సిబ్బంది అక్రమ నిర్మాణం కూల్చివేత ప్రక్రియను చేపట్టారు.



కడప జిల్లా కలెక్టర్ గా లోతేటి శివశంకర్...



అన్నమయ్య జిల్లా గా కలెక్టర్ గా చామకూరి శ్రీధర్...

## జర్నలిస్టు సమస్యలపై కలెక్టర్‌కి ఏపీయూడబ్ల్యూజే వినతిపత్రం

### -సానుకూలంగా స్పందించిన కలెక్టర్ వినోద్ కుమార్



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : అనంతపురం జిల్లాలో నెలకున్న జర్నలిస్టుల సమస్యల పైన ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు పయ్యావుల ప్రవీణ్ ఆధ్వర్యంలో కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. సమస్యల పై కలెక్టర్‌కి వివరించారు జిల్లాలో కొన్నేళ్లుగా అమలు అవుతున్న జర్నలిస్టుల పిల్లలకు ఉచిత విద్య ఈ సంవత్సరం కొనసాగించాలని ఈ సందర్భంగా యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. కొడిమి జర్నలిస్టు కాలనీలో నెలకొన్న సమస్యల పైన కలెక్టర్ కు వివరించారు. పట్టాలు పొందినప్పటికీ ఇప్పటివరకు చాలామంది పట్టాలు గ్రాండ్ రికార్డ్ లో నమోదు కాకపోవడం సహా కాలనీ లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. చాలా కాలంగా పెండింగ్ లో ఉన్న ప్రెస్ క్లబ్ సమస్యలు పరిష్కరించాలని కోరారు. సమస్యలపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ త్వరలోనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు కలెక్టర్ ను కలిసిన వారిలో ఏపీయూడబ్ల్యూజే జిల్లా గౌరవ అధ్యక్షులు భోగేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అయుఫ్ భాష, చలపతి, చౌడప్ప, శ్రీనివాసులు, భూమిరెడ్డి, మల్లేష్, ట్రిక్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## వారం రోజుల్లో రెన్యువల్ చేస్తాం

### - ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్



కుప్పం సూర్య వాస్తవం: కుప్పం జూనియర్ కళాశాలల కాంట్రాక్ట్ లెక్టరర్లు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తమ రెన్యువల్ విషయమై ఆయనను అడిగారు. మరోవారం రోజుల్లో రెన్యువల్కు సంబంధించి మంత్రి లోకేశ్ ఉత్తర్వులు ఇస్తారని చెప్పారు. సీఎం చంద్రబాబుతోనూ ఈ విషయమై గుడ్ న్యూస్ చెబుతామన్నారు. కార్యక్రమంలో కాంట్రాక్ట్ అధ్యాపకులు చంద్రప్ప, నౌషాద్ పాల్గొన్నారు.

## ఆవులకుప్పంలో ప్రారంభమైన జాతర

రామకుప్పం సూర్య వాస్తవం: రామకుప్పం మండలం ఆవులకుప్పంలో గంగమ్మ జాతర ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాత్రి అమ్మవారికి అభిషేకం చేశారు. తర్వాత మంగళ హారతలు సమర్పించారు. భక్తులకు అన్నదానం చేశారు. ఇవాళ రాత్రికి అమ్మవారు, పచ్చి గరిగె ఊరేగింపు జరగనుంది. బుధవారం అమ్మవారికి పొంగళ్లు పొంగిస్తారు.

## 4వ తేదీ లోపు తప్పకుండా సమర్పించాలి



తిరుపతి సూర్య వాస్తవం: ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు ఎన్నికల్లో ఖర్చు చేసిన మొత్తాలకు తుది అకౌంట్స్ వివరాలను వ్యయ పరిశీలకు లకు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ధ్యాన చంద్ర తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో ఖర్చుపై ఏజెంట్లతో సమీక్షించారు. ఎన్నికల ఖర్చుల వివరాలను జులై 4వ తేదీలోగా తప్పకుండా సమర్పించాల న్నారు. ఫలితాలు వెల్లడైన 30 రోజుల్లోపు ప్రతి అభ్యర్థి తమ వ్యయ వివరాల బిల్లులను అప్పగించాలన్నారు.

## జిల్లాలో 88.6% పింఛన్ల పంపిణీ

చిత్తూరు సూర్య వాస్తవం: జిల్లాలో సోమవారం సాయంత్రం ఐదు గంటల వరకు 88.6% పింఛన్లను లబ్ధిదారులకు అందజేసినట్లు అధికారులు తెలిపారు. నగిరి 96.97%, యాదమరి 96.13%, తో తొలి రెండు స్థానాల్లో నిలిచాయన్నారు. కుప్పం 71.83, రొంపిచర్ల 71.16% శాతంతో ఆఖరి రెండు స్థానాల్లో నిలిచాయని వెల్లడించారు. వంద శాతం పింఛన్ల పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు.

## మహిళ మెడలోని తాళిబొట్టు చోరీ

శ్రీకాళహస్తి సూర్య వాస్తవం: తొండమనాడు మార్గం అమ్మపాళెం సమీపంలో ఓ మహిళ మెడలోని తాళిబొట్టు లాక్కుని ఇద్దరు దుండగులు పరారైన ఘటన మంగళవారం సాయంత్రం చోటు చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. అమ్మపాళెం గ్రామానికి చెందిన ఓ మహిళ వాకింగ్ చేస్తూ వెళ్తుండగా గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు బైక్ పై వచ్చి మహిళ మెడలోని తాళిబొట్టు లాక్కొని పరారయ్యారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# మండలంలోని అన్ని పాఠశాలల్లో త్రాగునీటి సమస్య ఉండకూడదు

## పాఠశాలల ఆవరణలలో పరిశుభ్రంగా ఉంచాలి : డిప్యూటీ డి ఈ ఓ రాజగోపాల్ రెడ్డి



చెన్నూరు, సూర్య వాస్తవం: మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఎక్కడ కూడా త్రాగునీటి సమస్య ఉండకూడదని డిప్యూటీ డి ఈ ఓ రాజగోపాల్ రెడ్డి అన్నారు, మంగళవారం స్థానిక మండల విద్యాశాఖ అధికారి నందు మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా డిప్యూటీ డిఇఓ రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, మండలంలో ఉన్నటువంటి పాఠశాలల్లో ఎన్ని పాఠశాలల్లో ఆర్వో ప్లాంట్ లు ఉన్నాయి, అలాగే ఏ ఏ పాఠశాలలో (ట్యాప్ వాటర్) త్రాగునీటి గల పాఠశాలలు ఉన్నాయి, వాటి పర్యవేక్షణ, ఇబ్బందుల గురించి ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు, అలాగే విద్యార్థులకు త్రాగునీటి సమస్య లేకుండా చూడాల్సిన బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉందని ఆయన తెలిపారు, ఓవర్ హెడ్ ట్యాంకులు గల పాఠశాలలో నెలలో ప్రతి మొదటి, నాలుగవ వారం ఆయా ట్యాంకులను శుభ్రపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు, అలాగే విద్యార్థులకు ఆరోగ్యం శుభ్రత గురించి తెలియజేయాలని, విద్యార్థులందరూ విధిగా మధ్యాహ్నం భోజనం చేసే ముందు ప్రతి ఒక్క విద్యార్థి చేతులను శుభ్రపరుచుకొనే విధంగా విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు, ముఖ్యంగా వర్షాకాలం అవడం వలన పాఠశాల పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు, పాఠశాల ఆవరణలలో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు, వంట చేయు ప్రదేశాలు శుభ్రంగా ఉండాలని, వంట చేయువారు శుభ్రత పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ప్రధానోపాధ్యాయులకు తెలియజేశారు, అలాగే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి అక్కడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మనాభంకు పాఠశాల శుభ్రత పై తగు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి గంగిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి-2 సునీత, మండలంలోని అన్ని పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ ప్రవేశాల కొరకు ఉచిత హెల్ప్ డెస్క్



మైదుకూరు సూర్య వాస్తవం : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు హెల్ప్ డెస్క్ ని అనగా డిగ్రీ చేరబోయేటువంటి విద్యార్థులకు ఉచితంగా రిజిస్ట్రేషన్ మరియు వివిధ రకాలైన కోర్సులు పట్ల అవగాహన కలిగించడానికి హెల్ప్ డెస్క్ ఏర్పరచామని ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈరోజు నుండి డిగ్రీ ప్రవేశాల కొరకు రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి డిగ్రీ చేరబోయేటువంటి విద్యార్థిని విద్యార్థులకు ఉచితంగా ప్రవేశ రిజిస్ట్రేషన్ చేయడమే కాక వివిధ రకాల కోర్సుల పట్ల సంపూర్ణమైన అవగాహన కలిగించడానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పరిచామని తెలియజేశారు. ప్రభుత్వం నిర్ణయించిన ప్రవేశ రుసుము ఎస్సీ ఎస్టీ కేటగిరీకి 200 బీసీ కేటగిరీకి 300 మరియు ఓసి వారికి 400 మాత్రమే రిజిస్ట్రేషన్ ఫీజును ఆన్లైన్ ద్వారా కట్టిన తర్వాత ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయబడుతుంది. కావున ఈ అవకాశాన్ని మైదుకూరు పట్టణ పరిసర ప్రాంతాలలో ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు వినియోగించుకోవలసినదిగా తెలియజేశారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు డిగ్రీ కళాశాల కొరకు రిజిస్ట్రేషన్ ఉచితంగా చేస్తామని తెలియజేశారు. తమ కళాశాలలో అనగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు నందు బిఎస్సి బాటని బిఎస్సి జువాలజీ బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు బిఏ హిస్టరీ గ్రూపులలో ప్రవేశం పొందవచ్చు అని తెలియజేశారు. తమ కళాశాలలో సుదీర్ఘ అనుభవం కలిగిన పీహెచ్డీ చేసిన అధ్యాపక బృందం ఉండటం వల్ల గత రెండు సంవత్సరముల నుండి యూనివర్సిటీ స్థాయిలో ప్రథమ ద్వితీయ స్థానాలలో తమ విద్యార్థులు రాణిస్తూ ఉన్నారని అలాగే ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని స్టడీ అవర్స్ మెయింటెయిన్ చేయటం, ప్రాక్టికల్స్ సంబంధించిన తరగతులను ప్రతి దినం నిర్వహించటం, సు విశాలమైన ఆట మైదానం చక్కటి పచ్చటి ఆహ్లాదకరమైన వాతావరణం విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడుతుంది అని మరీ ముఖ్యంగా ఏపీ స్కిల్ హబ్ ద్వారా జాబ్ ఓరియెంటెడ్ కోర్సులపైట్ల ప్రత్యేక శిక్షణ ఇవ్వడం వల్ల డిగ్రీ తో పాటు జాబ్ పొందే అవకాశాలు మెండుగా ఉన్నాయని ప్రిన్సిపల్ గారు తెలియజేశారు. రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు 10 వ తేదీ వరకు గడువు ఉన్నదని తర్వాత 11 వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ ఇచ్చుకోవచ్చు అని సెలెక్ట్ అయినటువంటి విద్యార్థులు ఆయా కళాశాలలో 20వ తేదీ నుండి తరగతులకు హాజరు కావలసి ఉంటుందని ప్రిన్సిపల్ డాక్టర్ పి నారాయణ రెడ్డి గారు తెలియజేశారు.

# పాత్రికేయుల పిల్లలకు ఉచిత విద్య అవకాశం కల్పించాలి

## -జాప్ డివిజన్ స్థాయి సమావేశంలో పాత్రికేయుల డిమాండ్




ఆదోని ( సూర్య వాస్తవం) : సమాజం కోసం తమ వంతు సేవలు అందిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు అన్ని ప్రైవేట్ పాఠశాలల్లో 100% రాయితీతో ఉచిత విద్యను అందించాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ సభ్యులు కోరారు. మంగళవారం ఆదోని పట్టణంలో జాప్ జిల్లా అధ్యక్షులు నరేష్ కుమార్ యాదవ్ అధ్యక్షతన విశ్వ నారాయణ కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని జాప్ సభ్యులు పాల్గొని తమ అభిప్రాయాలను తెలియజేశారు. సీనియర్ పాత్రికేయులు కౌడికి విజయకుమార్ మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా ఎటువంటి జీతభత్యాలు లేకుండా సమాజ హితమే లక్ష్యంగా పనిచేస్తూ వార్తలను అందిస్తూ ప్రజల కోసం తమ వంతు బాధ్యతను నిర్వహిస్తున్న పాత్రికేయుల పిల్లలకు స్కూళ్లలో 100 శాతం రాయితీపై విద్యను అందించాలని కోరారు. అలాగే ఎటువంటి నిబంధనలు లేకుండా ప్రతి పాత్రికేయునికి ఇంటి స్థలం కేటాయించాలని రెండు పడకల గదులతో ఇంటి నిర్మాణం చేపట్టాలని గృహ నిర్మాణ పథకాన్ని అందించాలని కోరారు. దారకొండయ్య సుధాకర్ శ్రీరాములు మాట్లాడుతూ 15 సంవత్సరాలకు పైబడి పాత్రికేయ వృత్తిలో కొనసాగుతున్న వారికి పింఛన్ సౌకర్యం కల్పించాలని , పెన్షన్ పథకం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించిన జాప్ అధ్యక్ష కార్యదర్శులు నరేష్ కుమార్ యాదవ్ సునీల్ కుమార్ లు సభ్యత్వాల నమోదు, పెంపుపై చర్చించారు. జాప్ లో సభ్యులైన ప్రతి ఒక్క పాత్రికేయులు కొత్త సభ్యులను చేర్పించడంలో క్రియాశీలక పాత్ర పోషించాలని కోరారు. అదేవిధంగా కమిటీలోకి కొత్తవారిని ఆహ్వానించి నూతన సభ్యులతో సమావేశాలు నిర్వహించాలని తీర్మానించారు. పత్తికొండ నుంచి సీనియర్ పాత్రికేయులు దారకొండయ్య కోసిగి నుంచి కొమ్ము రామన్న, విజయ్ కుమార్ ఈరన్న ఎమ్మిగనూరు నుంచి సుధాకర్ కోసిగి నుంచి శ్రీరాములు, ఆదోని ప్రకాష్ , విరూపాక్షి రెడ్డి రంగన్నలు పాల్గొని ప్రసంగించిన ఈ సమావేశంలో ఆదోని డివిజన్ పరిధిలోని పలు మండలాల నుంచి ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులు పాల్గొన్నారు.

# వైసీపీలో జరిగిన అక్రమాలు టిడిపిలో జరగకూడదు

## -తన పేరు చెప్పుకొని దందాలకు పాల్పడినవారి కోసం రెడ్ బుక్ -ఎమ్మెల్యే కె. ఈ శ్యాంబాబు



పత్తికొండ (సూర్య వాస్తవం): టీడీపీపార్టీ గెలిచిన తర్వాత కొందరు దళారులు ఎమ్మెల్యే పేరు చెప్పి డబ్బులు దండుకుంటున్నారని ఆగ్రహించారు ఎమ్మెల్యే శ్యామ్ బాబు. అయితే... అలా డబ్బులు వసూలు చేసే వారి ట్రాప్ లో పడి... ఎవరు డబ్బులు ఇవ్వద్దని కోరారు. కొంత మంది టిడిపి నాయకులు, కార్యకర్తలు నాకు బంధువులని, ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు దోచుకుంటున్నారని ఆగ్రహించారు ఎమ్మెల్యే శ్యామ్ బాబు. ఎవరికి డబ్బులు ఇవ్వద్దు, నన్ను కలిసి పనులు చేయించుకోండని స్పష్టం చేశారు. వైసీపీలో జరిగిన అక్రమాలు టిడిపిలో జరగకూడదని కోరారు ఎమ్మెల్యే శ్యామ్ బాబు. పత్తికొండ నియోజకవర్గంలో మండలానికి ఒక ఫిర్యాదులు, సలహాల బుక్ అందుబాటులో ఉంటుందని చెప్పారు.టీడీపీ ఆఫీస్ లో బుక్ కూడా అందుబాటులో ఉంటుంది, ఎవరైనా డబ్బులు అడిగినా ఆ బుక్ లో నమోదు చేయండన్నారు ఎమ్మెల్యే శ్యాంబాబు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజల దగ్గర డబ్బులు తీసుకొని అన్యాయానికి పాల్పడితే వారి టిడిపి సభ్యత్వం రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాంటి వారిని పార్టీ నుంచి బహిష్కరిస్తామని తెలిపారు. రాజకీయ లబ్ధి కోసం వాలంటరీ వ్యవస్థ లేకపోతే పింఛను పంపిణీ జరగదని వైసీపీ అసత్య ప్రచారంకు టీడీపీ ప్రభుత్వం స్వస్తి పలికిందని వెల్లడించారు. పింఛన్ల కోసం ఎండల్లో తిరిగి చనిపోయిన 34 మంది మరణానికి జగన్ మోహనరెడ్డి కారణం అయ్యారని నిప్పులు చెరిగారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో జులై 1 వ తేదీ చారిత్రకమైన రోజు అని వివరించారు ఎమ్మెల్యే శ్యాంబాబు. ఇచ్చిన మాటకు కట్టుబడి పెంచిన పింఛన్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి లబ్దిదారులకు అందించారని గుర్తు చేశారు.

Truth of News
సూర్య వాస్తవం
http://www.suryavastavam.com

# రాయలసీమ

## కడప, అనంతపురం, చిత్తూరు

## పదవీ విరమణ పొందిన అటెండర్ మోహన్‌కు ఘన సన్మానం



పత్తికొండ ( సూర్య వాస్తవం) : పత్తికొండ జూనియర్ కాలేజ్‌లో పదవి విరమణ పొందిన అటెండర్ మోహన్‌కు కాలేజ్ సిబ్బంది వేరువేరుగా పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ జూనియర్ కాలేజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## రమణ కొట్టాలాలో రెండవ రోజు పింఛన్ పంపిణీ కార్యక్రమం



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశాల మేరకు చిన్నంపల్లి పంచాయతీ రమణ కొట్టాలాలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా అధ్యక్షులు యు రమణ రెండవ రోజు పింఛన్ పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీల అమలుకు శ్రీకారం చుట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఓబులేసు, మల్లికార్జున, కుంటన్న, నగరాజు, సోము, చిట్టి కొల్లప్ప, రషీద్, భాషా, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తికొండలో పడకేసిన పారిశుద్ద్యం



పత్తికొండ (సూర్య వాస్తవం): పత్తికొండలో, స్థానిక గ్రామ పంచాయితీ ఆఫీస్ పక్కనే చెత్తాచెదారంతో అపారిశుధ్యం నెలకొంది. దీంతో, వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని స్థానికులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. అక్కడి స్థానికులు ఉపయోగించిన చెత్తచేదారంతో పాటు ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వస్తువులన్ని ఒకే చోట పడేయడంతో, డంపింగ్ యార్డుల తలపిస్తుంది. రోడ్డు పక్కనే పడేయడంతో తీవ్రమైన దుర్వాసన వస్తుంది. దీంతో పందులకు నిలయంగా మారి, స్థానికులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. దోమలు వ్యాప్తి చెందడంతో ఆ చుట్టుపక్కలనున్న నివాస గృహాల వారు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో దుర్వాసనతో పాటు దోమలు మరింత వద్ధి చెందే అవకాశం ఉందని దానివల్ల వ్యాధులు మరింత ప్రభలే అవకాశముంటుందని, అక్కడి వారు భయ పడుతున్నారు. తక్షణమే పంచాయతీ అధికారులు స్పందించి పేరుకుపోయిన చెత్తని వెంటనే తొలగించి, భవిష్యత్తులో వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## 'అంతర్జాతీయ సహకార దినోత్సవ' పోస్టర్ ఆవిష్కరణ




**ఏలూరు** (సూర్య వాస్తవం): 6న అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా ముద్రించిన 'అంతర్జాతీయ సహకార దినోత్సవ' పోస్టర్ ను జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి మంగళవారం ఆవిష్కరించారు.భారత ప్రభుత్వ కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ నేషనల్ కౌన్సిల్ ఫర్ కోఆపరేటివ్ ట్రైనింగ్ నోడల్ ఆఫీస్ డాక్టర్.ఎస్.ఎల్. ఎన్.టి.శ్రీనివాస్ మాట్లాడుతూ డిజిటల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ,మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఐటీ అండ్ నాబార్డ్ సమన్వయంతో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘములను ఆర్థికంగా బలోపేతం చేయడానికి కామన్ సర్వీస్ సెంటర్లుగా రూపొందిస్తున్నారని అన్నారు.

# ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది అకౌంట్స్ సమర్పించాలి

## ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే, నితిన్ అగర్వాల్, రాందాస్ టి.కాలే

అనంతపురం, సూర్య వాస్తవం: అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీంతో నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వితో కలిసి అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గంకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే ఐ.ఆర్.ఎస్ (సీనియర్ అధికారి), జిల్లాలోని రాయదుర్గం, ఉరవకొండ, గుంతకల్లు, తాడిపత్రి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు నితిన్ అగర్వాల్ ఐ.ఆర్.ఎస్, జిల్లాలోని అనంతపురం అర్బన్, రాప్తాడు, సింగనమల, కళ్యాణదుర్గం నియోజకవర్గాల ఎన్నికల వ్యయ పరిశీలకులు రాందాస్ టి.కాలే, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు విలాస్ వి.షిండే, నితిన్ అగర్వాల్, రాందాస్ టి.కాలే మాట్లాడుతూ అభ్యర్థులు, రాజకీయ పార్టీలు ఎన్నికల వ్యయ ఖర్చుకు సంబంధించిన తుది అకౌంట్స్ ఈనెల 3వతేదీలోపు సమర్పించాల్సి ఉంటుందన్నారు. 03.07.2024 తేదీ నాటికి అందరూ అభ్యర్థులు కూడా ఎన్నికల అంతిమ లెక్కలను డీఈవోకి సమర్పించాలని, లేనిచో వారు డిస్క్ క్వాలిఫై అవుతారన్నారు. ఇప్పటివరకు సమర్పించిన వారి తుది అకౌంట్స్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుది అకౌంట్స్ సమర్పించని వారిని పిలిపించుకుని తుది అకౌంట్స్ సమర్పించాలని వారికి తెలియజేయాలన్నారు. ఈనెల మూడో తేదీన సాయంత్రం 5 గంటల లోపల అంతిమ నివేదికలను, లెక్కచారాలను, తుది అకౌంట్స్ ను సమర్పించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం పోటీ చేసిన ప్రతి అభ్యర్థి తమ నామినేషన్ తేదీ నుంచి ఎన్నికల ఫలితాల తేదీ వరకు ఖర్చు చేసిన వివరాలకు సంబంధించిన నివేదిక, ఎక్స్పెండిచర్ డీటెయిల్స్, అన్ని ఖర్చుల వివరాలు, బిల్లులు, ఓచర్లు, అఫిడవిట్స్, బ్యాంకు పుస్తకాలు, ఎబిసి రిజిస్టర్లు ఖచ్చితంగా సరిచూసుకొని అభ్యర్థి సంతకంతో జులై 3వ తేదీలోగా సమర్పించాలన్నారు. తుది





అకౌంట్స్ సమర్పించని వారిని పిలిపించుకోవాలని, తుది అకౌంట్స్ ని ఈనెల 3వ తేదీ లోపల సమర్పించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో డిసిఒ అరుణకుమారి, టూరిజం ఆర్డీ వెంకటేశ్వర్లు, జిల్లా ఎక్స్పెండిచర్ మానిటరింగ్ టీం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతపురాన్ని అన్ని రకాల అభివృద్ధి చేయండి

### – ముఖ్యమంత్రికీ లేక రాసిన మాజీ ఎస్పీ



గుంతకల్లు , సూర్య వాస్తవం : అనంతపురం నుండి అమరావతి వరకు 2018లో రోడ్డు హైవే పనులను చెయ్యాలని గతంలో ప్రకటించారు 2019లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ పనులను జరగకుండా నిలిపేసిన. సంగతి అందరికీ తెలిసినదే. ఇప్పుడు 2024 లో తెలుగుదేశం పార్టీ. బిజెపి జనసేన.కూటమి విజయం సాధించడంతో కేంద్రంలో కూడా బిజెపి పార్టీ అధికారంలోకి ఉంది ఇప్పుడు రాష్ట్రానికి అన్ని రకాల అభివృద్ధి చేయడానికి ప్రధానమంత్రి అన్ని రకాల సహకరిస్తారు కనుక. అనంతపురం జిల్లాకు చెందిన మాజీ ఎస్పీ షావలి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు లేఖ రాశారు.అనంతపురం నుండి అమరావతి వరకు రోడ్డు పనులు చేస్తే అనంతపురం. చిత్తూరు కడప.కర్నూలు. ప్రజలు అన్ని రకాల అభివృద్ధి చేయడమే గాక రోడ్డు వెడల్పు ఉండదు రోడ్డు ప్రమాదాలు జరగకుండా నివారించవచ్చని చంద్రబాబుకు.మాజీ ఎస్పీ తెలియజేశారు.

# అయోమయంలో వాలంటీర్లు

## • వాలంటీర్లను కొనసాగిస్తారా? తొలగిస్తారా? • ఎటూ తేల్చని ప్రభుత్వం

## • పింఛన్ల పంపిణీ బాధ్యతలను అప్పగించని ప్రభుత్వం



కడప బ్యూరో సూర్య వాస్తవం : వాలంటీర్లతో భవితవ్యం అగమ్యగోచరంగా మారింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో నియమించిన వాలంటీర్లను పాలనలో భాగస్వామ్యం చేయకూడదని భావిస్తున్నట్లు కూటమి ప్రభుత్వం వేస్తున్న అడుగులను బట్టి తెలుస్తోంది. ఎన్నికల ముందు వరకు వాలంటీర్లే ఇంటింటికీ వచ్చి పింఛన్ సొమ్ములను అందజేసేవారు. జూలై ఒకటో తేదీ నుంచి సచివాలయ ఉద్యోగులతో డబ్బులను అందించాలని కొత్త ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. పైగా ఆ వ్యవస్థపై తొలి నుంచీ టీడీపీ, జనసేన పార్టీలు తీవ్ర వ్యతిరేకతను కనబరుస్తూ వస్తున్నాయి. ఎన్నికల సమయంలో వారిని విధులకు దూరంగా ఉంచాలని కూటమి నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడం, వారిని పింఛన్ల పంపిణీకి దూరంగా ఉంచడం తటస్థితిం చింది. తమను కొనసాగిస్తారా? లేక సాగనంపుతారా? అన్నది తెలియక వాలంటీర్ల అయోమయ పరిస్థితిలో ఉన్నారు. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయ పరిధిలో సేవలందించేందుకు వాలంటీర్లను గత ప్రభుత్వం నియమించింది. వారిలో పలురకాల కారణాలతో కొంత మంది మానేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో 8,684 మంది రాజీనామా చేశారు. వాలంటీర్లు విధుల్లో ఉంటే ఓటర్లపై ప్రభావం చూపుతారనే ఉద్దేశంతో వారిపై ఎన్నికల సంఘానికి కూటమి నేతలు ఫిర్యాదు చేయడంతో, ఏప్రిల్ నుంచి ప్రభుత్వం వారితో పింఛన్ల పంపిణీని ఆపేసింది. వాలంటీర్లనే నమ్ముకున్న వైసిపి నాయకులు వారితో బలవంతంగా రాజీనామా చేయించారు. ఎన్నికల తర్వాత వచ్చేది వైసిపి ప్రభుత్వమేనని, రాజీనామా చేసినా మళ్లీ విధుల్లోకి తీసుకుంటామని నమ్మబలకడంతో వారంతా విధుల నుంచి తప్పుకున్నారు. ఎన్నికల సమయంలో ప్రచారం, ఓటర్లు స్లిప్పుల పంపిణీ, చివరకు ఓటర్లకు డబ్బుల పంపిణీని వారితోనే చేయించారు. ఎన్నికల తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పడడంతో వీరి భవిష్యత్ అగమ్యగోచరంగా మారింది. కొత్త ప్రభుత్వం కొనసాగిస్తుందా? తొలగిస్తుందా? అన్నది తేలకపోవడంతో వారిలో అయోమయం నెలకొంది. వాలంటీర్ల నియామకంపై హైకోర్టులో వ్యాజ్యం వాలంటీర్ల నియామకంపై ఇప్పటికే హైకోర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. వాలంటీర్ల నియామకాన్ని సవాల్ చేయడంతో పాటు వారిని రాజకీయ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనకుండా నిలువరించాలని కోరుతూ కడప జిల్లాకు చెందిన ఓ వ్యక్తి హైకోర్టులో పిల్ వేశారు. వైసీపీ కార్యకర్తలను గ్రామ, వార్డు వాలంటీర్లుగా నియమించారని, వారి నియమకాన్ని చట్టవిరుద్ధమైందిగా ప్రకటించాలని పిల్‌లో కోరారు. హైకోర్టులో కేసు ఉండడంతో ప్రభుత్వం ఇప్పటికిప్పుడు తొలగించే అవకాశం లేదని తెలుస్తోంది. హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాత దీనిపై ఒక నిర్ణయం ఉండవచ్చని అధికారులు భావిస్తున్నారు. తొలగింపు వైపే మొగ్గు? వాలంటీర్ల వ్యవస్థపై కూటమి ప్రభుత్వం తొలి నుంచీ వ్యతిరేకత కనబరుస్తూ వస్తోంది. వాలంటీర్లుగా ఉన్న వారంతా వైసీపీ కార్యకర్తలేనని టీడీపీ గట్టిగా నమ్ముతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వాలంటీర్లను కొనసాగిస్తామంటూ ఎన్నికల ప్రచారంలో హామీనిచ్చారు. పైగా వారికి నెలకు రూ.పది వేలు చెల్లిస్తామని చెప్పారు. ఎన్నికల అనంతరం ఫించన్ల పంపిణీకి వారి సేవలు అవసరమైనా, సచివాలయ సిబ్బంది ద్వారా అందించేందుకే ప్రభుత్వం నిర్ణయించడం వారి కొనసాగింపుపై అనేక సందేహాలకు తావిస్తోంది. వైసిపి కార్యకర్తలనే వాలంటీర్లుగా నియమించారని భావిస్తున్న టీడీపీ, వారిని కూటమి ప్రభుత్వంలోనూ కొనసాగిస్తారని అనుకోవడం లేదని పలువురు అధికారులు సైతం తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు. వాలంటీర్లను తొలగించినా వ్యవస్థను కొనసాగిస్తుందని వారు అంటున్నారు. వాలంటీర్లుగా కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న వారిని నియమించే అవకాశాలు లేకపోలేదని చెప్తున్నారు.

# సమస్యలన్నీ పరిష్కరిస్తాం



పామిడి (సూర్య వాస్తవం) :గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనాయకుడు పామిడి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్‌లి ఆదేశాల మేరకు పామిడి పట్టణం 15వ వార్డు మరియు 16వ నందు 15వ వార్డు ఇంచార్జ్ పట్రా శ్రీనివాసులు మరియు 16వ వార్డు ఇంచార్జ్ కొట్టం మాలిక్ బాషా వార్డులో పర్యటించి వార్డు ప్రజల సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా వార్డు సభ్యులు మాట్లాడుతూ వార్డులో ఎక్కువగా డ్రైనేజీ సమస్య ఉందని అలాగే వార్డులో కరెంట్ ఐరన్ పోల్ ఉందని దానికి కరెంట్ పాస్ అవుతూ ఇబ్బంది అవుతుందని వార్డు ఇంచార్జ్‌కి విన్నవించగా వార్డుల ఇంచార్జు మాట్లాడుతూ ఎమ్మెల్యే తనయుడు గుమ్మనూరు ఈశ్వర్‌తో చర్చించి సమస్య వీలైనంత వరకు పరిస్కారం చేస్తామని హామీ ఇచ్చారు.. గతంలో చాలామంది నాయకులు ఎన్నికల అయిన తర్వాత ప్రజల గురించి పట్టించుకోని పాపానపోలేదు గుమ్మనూరు జయరాం కుమారుడు ఈశ్వర్ మాత్రం ఎల్లప్పుడూ పామిడి ప్రజల కోసం పనిచేస్తానని నాయకులకు తెలియజేస్తూ సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో 15వ వార్డు ఇంచార్జ్ పట్రా శ్రీనివాసులు,షేక్ష వలి,16వ వార్డు ఇంచార్జ్ మాలిక్ బాషా, మంజు,మాజీ కన్వీనర్ బొమ్మ మోహన్, అప్పన్నగారి కుమార్, సుంకప్ప, నల్లబోతుల శ్రీనివాసులు, వెంకటరమణ, తిమ్మప్ప, శేఖర, బూత్ కన్వీనర్లు చీమల రాము, వన్నూరు తదితరులు పాల్గొన్నారు..

## శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా చేతన్



శ్రీ సత్యసాయి సూర్య వాస్తవం : శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ గా చేతన్ నియమితులయ్యారు. ఆయన గతంలో ఇదే జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా పని చేసారు. తిరిగి కలెక్టర్‌గా నియమితులయ్యారు. జిల్లాపై పూర్తి పట్టు ఉంది. ఈ ప్రాంత సమస్యలైనా మంచి అవగాహన కలిగి ఉన్నారు. సమర్థవంతమైన అధికారిగా గుర్తింపు కూడా పొందారు.

# ఉపాధ్యాయులు ఒక శిల్పిలాంటి వారు: ఎంఈఓ విలియం

సిద్దవటం సూర్య వాస్తవం :ఉపాధ్యాయ వృత్తి ఎంతో గొప్పదని విద్యార్థులను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఒక శిల్పిలాంటి వారని ఎంఈఓ విలియం కొనియాడారు. మండలకేంద్రమైన సిద్దవటం ఎంఆర్సీ ఆవరణలో మంగళవారం ఉపాధ్యాయులు పదవీ విరమణ కార్యక్రమం జరిగింది. పదవీ విరమణ పొందిన రామ్ గోపాల్ రావు, నూర్ మహమ్మద్, సౌభాగ్యమ్మ లను ఘనంగా సన్మానించారు. ఈ





సందర్బంగా ఎంఈఓ మాట్లాడుతూ సమ సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేసి విద్యార్థుల తల్లిదండ్రుల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం కలిగించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని మౌలిక వసతుల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ -2 అరుణ, వి. ఎన్ పల్లి ఎంఈఓ జాఫర్ సాధిక్, విశ్రాంత ఎంఈఓ శంకరయ్య, ఉపాధ్యాయునీ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నంి (సూర్య వాస్తవం) : పూరిలో జగన్నాథ రథయాత్ర సందర్భంగా ప్రయాణీకుల సౌకర్యార్థం తూర్పు కోస్తా రైల్వే సాధారణ ప్యాసింజర్ ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ కమర్షియల్ మేనేజర్ కే సందీప్ ఒక ప్రకటనలో తెలిపారు...పూరీలో జరిగే గుండిచా యాత్ర, బహుదా యాత్ర మరియు సునాబేషా ల్లో పాల్గొనేందుకు ఈనెల 6, 14, 16 తేదీల్లో గుణుపూర్ నుంచి పూరికి స్పెషల్ ఎక్స్ ప్రెస్ హరిపూర్‌గ్రామ్, అర్గుల్ మీదుగా నడుపుతారు...ఈ రైలు గుణుపూర్ నుండి రాత్రి 11 గంటలకు బయలుదేరి, మరుసటి రోజు ఉదయం 4.15 గంటలకు పూరీకి చేరుకుంటుంది.తిరుగు దిశలో రైలు పూరి నుంచి గుణుపూర్ కు ఈనెల 7, 15,17 తేదీల్లో పూరీలో రాత్రి 9-20 గంటలకు బయలుదేరి మరుసటి రోజు ఉదయం 7-30 గంటలకు చేరుకుంటుంది. అలాగే పలాస-పూరి ప్రత్యేక రైలు ఈనెల 7,15,17 తేదీల్లో రాత్రి 12 గంటల 15 నిమిషాలకు బయలుదేరి తెల్లవారుఝామున 5 గంటల 35 నిమిషాలకు పూరీచేరుకుం టుంది. తిరుగుదశలో పూరి నుంచి ఈనెల 8, 16, 18తేదీలలో తెల్లవారుఝామున 4.00 గంటలకు మొదలై అదే రోజు ఉదయం 10.05గంటలకు పలాస చేరుకుంటుంది. ఇక విశాఖపట్నం నుంచి పూరికి ప్రత్యేక రైలు ఈనెల 06, 14, 16 తేదీల్లో మధ్యాహ్నం 2 గంటలకు విశాఖపట్నం నుంచి బయలుదేరుతుంది, ఇది అదే రోజు రాత్రి 10 గంటల 45 నిమిషాలకు పూరీకి చేరుకుంటుంది.తిరుగు దిశలో పూరీ నుంచి ప్రత్యేక రైలు ఈనెల 08, 16, 18 తేదీలలో అర్ధరాత్రి 01.45 గంటలకు బయలుదేరి ఉదయం 10.30 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది.

## టీడీపీ నాయకుడిపై దాడి

శాంతిపురం సూర్య వాస్తవం: శాంతిపురం మండలంలోని సోగడబళ్ల గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు వెంకటేశ్ పై దాడి జరిగింది. స్థానికంగా ఉంటున్న మంజునాథ్ రాత్రి తనపై దాడి చేసి కులం పేరుతో దూషించినట్లు బాధితుడు వాపోయాడు. ఈ మేరకు రాళ్లబూదుగూరు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. విచారణ చేపడుతున్నట్లు పోలీసులు తెలిపారు.

# సినిమా

## అడ్వెంచరస్ డ్రామాగా తంగలాన్




కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ ఎవెయిటెడ్ సినిమా తంగలాన్ . హిస్టారికల్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి పా రంజిత్ దర్శకత్వం వహిస్తున్నాడు. కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వస్తోన్న ఈ చిత్రంలో మలబార్ సోయగం మాళవికా మోహనన్, పార్వతి తిరువొత్తు ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. పశుపతి, డానియెల్ కల్టగిరోన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అడ్వెంచరస్ డ్రామా నేపథ్యంలో బంగారం, రక్తం, కన్నీటి చుట్టూ సాగే కథగా తంగలాన్ ఉండబోతుందని గ్లింప్స్, ఫస్ట్ లుక్ పోస్టర్లు చెప్పకనే చెబుతున్నాయి. విక్రమ్ తంగలాన్‌లో తన పాత్రకు న్యాయం చేసేందుకు ఎంత ప్రాణం పెట్టి రిస్క్ చేశాడో తెలియజేస్తూ మేకర్స్ రిలీజ్ చేసిన వీడియో చూసిన సినీ జనాలు విక్రమ్ డెడికేషన్‌కు హ్యాట్సాఫ్ చెబుతున్నారు.కాగా తంగలాన్ ఎప్పుడు ప్రేక్షకుల ముందుకొస్తుందనే దానిపై ఏదో ఒక వార్త నెట్టింట చక్కర్లు కొడుతూనే ఉంది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఈ చిత్రం ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతోంది. ఈ విషయాన్ని నిర్మాత ధనుంజయన్ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. తమిళ సినిమాలో ఐకానిక్ మూవీగా నిలిచిపోనుంది. 18వ శతాబ్దం-19వ శతాబ్దం మధ్య సాగే కేజీఎఫ్ బ్యాక్‌డ్రాప్ కథ ఇది. చియాన్ విక్రమ్ యాక్టింగ్ మా అందరినీ ఆశ్చర్యపరచడం పక్కా. సినిమా ఆగస్టు 15న వస్తుందంటూ క్లారిటీ ఇచ్చేశారు. దీంతో ఫుల్ ఖుషీ అవుతున్నారు విక్రమ్ అభిమానులు. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్, నీలమ్ ప్రొడక్షన్స్ బ్యానర్లపై కేఈ జ్ఞానవేల్ రాజా తెరకెక్కిస్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తంగలాన్ నుంచి ఇప్పటికే మాళవికా మోహనన్ లుక్ విడుదల చేయగా.. డీగ్లామరైజ్‌డ్‌గా కనిపిస్తూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది.

## కల్కిని తట్టుకుని నిలబడ్డ మహారాజు

కంటెంట్ నమ్మి సినిమాలు చేసే స్టార్ యాక్టర్లలో ఒకరు కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి . ఈ స్టార్ హీరో నటించిన తాజా చిత్రం మహారాజ . నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో మక్కళ్ సెల్వన్ 50 గా తెరకెక్కిన మహారాజ జూన్ 14న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్‌గా విడుదలైంది. విడుదలైన మొదటి రోజు నుంచి వసూళ్ల విషయంలో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ప్రభాస్ కల్కి 2898 ఏడీ ఫీవర్ కొనసాగుతున్నప్పటికీ మహారాజ రికార్డు వసూళ్లు రాబట్టడం విశేషం. మహారాజ మూడో వీకెండ్‌లో వరల్డ్‌వైడ్‌గా రూ.100 కోట్ల గ్రాస్ రాబట్టింది. తాజా సమాచారం ప్రకారం ఇండియావైడ్‌గా రూ.76 కోట్లు, ఓవర్సీస్‌లో రూ.24 కోట్లుగా ఈ వసూళ్లు ఉన్నాయి. ఈ ఏడాది రూ.100 కోట్ల మార్క్ అధిగమించిన తమిళ సినిమాగా మహారాజ రికార్డుల్లోకెక్కడం విశేషం. గత గురువారం విడుదలైన కల్కి 2898 ఏడీ గ్లోబల్ బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు సృష్టిస్తున్నప్పటికీ మహారాజ ఈ స్థాయిలో వసూళ్లు రాబట్టి టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తుండటం విశేషం. కల్కి 2898 ఏడీ ఐదు రోజుల్లో రూ.600 కోట్లకుపైగా కలెక్షన్లు రాబట్టింది. అంతేకాదు మహారాజ వరల్డ్ వైడ్ బాక్సాఫీస్ వద్ద టాప్ గ్రాస్ సాధించిన అరణ్మనై 4ను అధిగమించడం విశేషం. ఈ హార్రర్ కామెడీ ప్రపంచవ్యాప్తంగా రూ.99 కోట్లు గ్రాస్ సాధించింది. మహారాజ లాంగ్ రన్‌లో రూ.105 కోట్లు వసూళ్లు చేసే అవకాశాలున్నాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు.

## డబుల్ ఇస్మార్ట్ నుంచి సాంగ్ విడుదల




రామ్ పోతినేని ప్రస్తుతం పూరి జగన్నాథ్ దర్శకత్వంలో పాన్ ఇండియా సినిమాగా తెరకెక్కుతోన్న 'డబుల్ ఇస్మార్ట్'లో నటిస్తున్నారు. ఇది 2019లో విడుదలై బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌ను అందుకున్న 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్. ఈ సినిమాలో హీరోయిన్‌గా కావ్య థాపర్ నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్, అలీ, గెటప్ శ్రీను కీలక పాత్రలు పోషిస్తున్నారు. పూరి కనెక్ట్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మి కౌర్ సినిమాను నిర్మిస్తున్నారు. సినిమా ఆగస్టు 15న విడుదలవుతోంది. ఇటీవలే విడుదలైన ఈ సినిమా టీజర్ అందరికీ మంచి కిక్ ఇచ్చి.. సినిమాపై అంచనాలను అమాంతం పెంచేసింది. సోమవారం ఈ సినిమా నుంచి ఫస్ట్ సింగిల్‌ను 'మాస్ సాంగ్ ఆఫ్ ది ఇయర్' అంటూ మేకర్స్ విడుదల చేశారు. 'స్టెప్పామార్' అంటూ సాగే ఈ పాట హై ఎనర్జిటిక్ మాస్ మూమెంట్స్‌తో సాగింది. ఈ పాటకు భాస్కరభట్ల సాహిత్యం అందించగా, అనురాగ్ కులకర్ణి, సాహితీ ఆలపించారు. జానీ మాస్టర్ కొరియోగ్రఫీ అందించిన ఈ సాంగ్‌కు మణిశర్మ సంగీతం అందించారు.

# ఆరోగ్యం

## వేసవిలో పదే పదే విరేచనాలు అవుతున్నాయా? జాగ్రత్త ఈ వ్యాధి లక్షణాలు కావచ్చు..



వేసవి సీజన్‌లో విరేచనాలు సమస్యల తలెత్తితే అస్సలు నిర్లక్ష్యం చేయకండి. ఇది శరీరంలో టైఫాయిడ్ సంకేతం కావచ్చు. విరేచనాలు కాకుండా టైఫాయిడ్ వ్యాధి ఇతర లక్షణాల ద్వారా కూడా వెంటనే పసిగట్టవచ్చు. సుదీర్ఘ జ్వరం, తలనొప్పి, అలసట.. వంటి లక్షణాలు కనిపించినా టైఫాయిడ్‌గా అనుమానించవల్సిందే. సాధారణంగా టైఫాయిడ్ త్వరగా నయమవుతుంది. కానీ సకాలంలో చికిత్స చేయకపోతే అది ప్రమాదకరంగా..వేసవి సీజన్‌లో విరేచనాలు సమస్యల తలెత్తితే అస్సలు నిర్లక్ష్యం చేయకండి. ఇది శరీరంలో టైఫాయిడ్ సంకేతం కావచ్చు. విరేచనాలు కాకుండా టైఫాయిడ్ వ్యాధి ఇతర లక్షణాల ద్వారా కూడా వెంటనే పసిగట్టవచ్చు. సుదీర్ఘ జ్వరం, తలనొప్పి, అలసట.. వంటి లక్షణాలు కనిపించినా టైఫాయిడ్‌గా అనుమానించవల్సిందే. సాధారణంగా టైఫాయిడ్ త్వరగా నయమవుతుంది. కానీ సకాలంలో చికిత్స చేయకపోతే అది ప్రమాదకరంగా మారే ప్రమాదం ఉంది. అసలు టైఫాయిడ్ ఎందుకు వస్తుంది? ఎలా నిరోధించవచ్చు? వంటి విషయాలు మీ కోసం.. నిజానికి, టైఫాయిడ్ సాల్మొనెల్లా టైఫీ అనే బ్యాక్టీరియా వల్ల వస్తుంది. ఈ బాక్టీరియల్ ఇన్ఫెక్షన్ జ్వరం, జీర్ణశయాంతర సమస్యలను కలిగిస్తుంది. టైఫాయిడ్ జ్వరం సాధారణంగా కలుషితమైన నీరు, ఆహారం తీసుకోవడం ద్వారా సంక్రమిస్తుంది. ఈ వేసవిలో ఆహారం త్వరగా పాడైపోతుంది. ఇటువంటి పాడైపోయిన ఆహారం తినడం వల్ల టైఫాయిడ్ వస్తుంది. ఈ బ్యాక్టీరియా నోటి ద్వారా పేగులోకి ప్రవేశిస్తుంది. ప్రేగుల నుంచి ఇది రక్తంలోకి ప్రవేశిస్తుంది. టైఫాయిడ్ జ్వరాన్ని కలిగిస్తుంది. సకాలంలో చికిత్స చేయకపోతే అది ప్రాణాంతకంగా మారుతుంది. కాబట్టి ఈ సమయంలో ఆహారం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. టైఫాయిడ్ రోగులకు సాధారణంగా జీర్ణ సమస్యలు ఉంటాయి. కాబట్టి వారు తమ ఆహారంలో తగిన శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యం. సమతుల్య ఆహారం తీసుకోవాలి. ముఖ్యంగా ఆహారంలో పన్నీర్, పెరుగు, పాలు, పచ్చి కూరగాయలను చేర్చుకోవడం చాలా ముఖ్యం. టైఫాయిడ్ రోగులు త్వరగా బరువు తగ్గుతారు. కాబట్టి అరటిపండ్లు, బంగాళదుంపలు తప్పక తినాలి. అలాగే శరీరానికి కావలసినంత నీరు తాగాలి. వీలైతే రోజుకు 7-8 గ్లాసుల నీరు తాగేందుకు ప్రయత్నించాలి. తాజా పండ్లతో చేసిన జ్యూస్‌లు తీసుకోవాలి.

## రోజ్మేరీ నూనెతో ఇలా చేస్తే.. వద్దన్నా జుట్టు పొడుగ్గా పెరుగుతుంది!



జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరగాలని అందరూ కోరుకుంటారు. జుట్టు ఒత్తుగా పొడుగ్గా కనిపించేందుకు ఎన్నెన్నో హెయిర్ కేర్ ప్రోడెక్ట్స్ కూడా ఉపయోగించే ఉంటారు. మార్కెట్లో లభ్యమయ్యే ఈ హెయిర్ కేర్ ప్రోడెక్ట్స్ అందరికీ పడవు. అలాగే ఎన్నో సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి. నేచురల్ జుట్టు సమస్యలకి చెక్ పెట్టేందుకు ఇప్పటికే ఎన్నో చిట్కాలు తెలుసుకున్నాం. ఇప్పుడు మరో అద్భుతమైన చిట్కాతో మీ ముందుకు వచ్చేశాం. జుట్టు సమస్యలను తగ్గించి..జుట్టు ఒత్తుగా, పొడుగ్గా పెరగాలని అందరూ కోరుకుంటారు. జుట్టు ఒత్తుగా పొడుగ్గా కనిపించేందుకు ఎన్నెన్నో హెయిర్ కేర్ ప్రోడెక్ట్స్ కూడా ఉపయోగించే ఉంటారు. మార్కెట్లో లభ్యమయ్యే ఈ హెయిర్ కేర్ ప్రోడెక్ట్స్ అందరికీ పడవు. అలాగే ఎన్నో సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉంటాయి. నేచురల్ జుట్టు సమస్యలకి చెక్ పెట్టేందుకు ఇప్పటికే ఎన్నో చిట్కాలు తెలుసుకున్నాం. ఇప్పుడు మరో అద్భుతమైన చిట్కాతో మీ ముందుకు వచ్చేశాం. జుట్టు సమస్యలను తగ్గించి.. ఒత్తుగా పొడుగ్గా పెరిగేందుకు రోజ్ మేరీ చక్కగా ఉపయోగ పడుతుంది. కుదుళ్లకు పోషణ అందించి.. జుట్టు రాలడాన్ని, చుండ్రును తగ్గించి.. తలపై రక్త ప్రసరణ సరిగేలా చేస్తుంది. రోజ్ మేరీలో యాంటీ ఇన్ ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చుండ్రు, దురద వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. తలను హైడ్రేట్‌గా ఉంచుతుంది. రోజ్ మేరీ ఆయిల్ రాసుకోవడం వల్ల.. జుట్టుకు ఎలా పని చేస్తుందో ఇప్పుడు చూద్దాం. రోజ్ మేరీని జుట్టుకు ఉపయోగించడం వల్ల జుట్టుకు మంచి మెరుపు వస్తుంది. దీని వల్ల జుట్టు బలంగా మారతుంది. జుట్టు రాలే సమస్య కూడా దూరం అవుతుంది. రోజ్ మేరీ ఆయిల్‌ని డబుల్ బాయింగ్ పద్ధతిలో వేడి చేసి.. జుట్టు పట్టించాలి. రోజ్ మేరీ ఆయిల్‌తో తలపై మసాజ్ చేసుకోవడం వల్ల మంచి పోషణ అందుతుంది. దీంతో రక్త ప్రసరణ సరిగ్గా జరుగుతుంది. ఇది జుట్టు పెరుగుదలను కూడా ప్రోత్సహిస్తాయి. రోజ్ మేరీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు.. జుట్టు ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది.

# క్రీడలు

## టీ20 ప్రపంచ కప్ ఫైనల్.. అందుకే పిచ్‌పై ఉన్న మట్టిని తిన్నా: రోహిత్ శర్మ



గత కొన్నాళ్లుగా ఐసీసీ టోర్నీల్లో కీలక మ్యాచ్‌ల్లో ఓటమి పాలైన టీమ్ఇండియా.. టీ20 ప్రపంచకప్ 2024లో మాత్రం ఆ సీన్‌ను రిపీట్ కానివ్వలేదు. లీగ్ దశ నుంచి వరుస విజయాలు సాధిస్తూ ఫైనల్ వరకు అదే జోరు కొనసాగించి విశ్వవిజేతగా నిలిచింది. బార్బడోస్ వేదికగా జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించిన టీమ్ఇండియా 11 ఏళ్ల తర్వాత మరో ఐసీసీ టైటిల్‌ను ముద్దాడింది. ఫైనల్ మ్యాచ్ అనంతరం కెప్టెన్ రోహిత్ శర్మ పిచ్‌పై ఉన్న మట్టిని తిన్న సంగతి తెలిసిందే. ఆ మట్టిని ఎందుకు తిన్నాననే విషయాన్ని రోహిత్ శర్మ తాజాగా వెల్లడించాడు. "ఆ (బార్బడోస్) పిచ్‌పై మనం ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ట్రోఫీ సాధించాం. ఈ పిచ్ నాకు ఎంతో ప్రత్యేకం. ఈ మైదానాన్ని, పిచ్‌ను జీవితాంతం గుర్తుంచుకుంటా. దాన్ని (పిచ్) నాలో భాగం చేసుకోవాలనే ఉద్దేశంతోనే ఆ మట్టిని నోట్లో వేసుకున్నా. ఈ మూమెంట్స్ చాలా ప్రత్యేకమైనవి. ఇక్కడ మా కల నెరవేరింది" అని రోహిత్ శర్మ తెలిపాడు. ప్రపంచకప్ సాధించామనే ఫీలింగ్ నమ్మశక్యంగా లేదని, ఫైనల్ మ్యాచ్ ముగిసినప్పటి నుంచి ఇప్పటివరకు అంతా ఒక కలలా అనిపిస్తోందని భారత కెప్టెన్ చెప్పాడు. తెల్లవారుజాము వరకు ఆటగాళ్లందరం కలిసి సంబరాలు చేసుకున్నామని తెలిపాడు. వరల్డ్ కప్ గెలవడం ఎంతో ప్రత్యేకమైనదని, ఈ విజయాన్ని తాను ఇంకా పూర్తిగా ఆస్వాదించలేదని హిట్‌మ్యాన్ పేర్కొన్నాడు.

## జింబాబ్వేతో ఐదు టీ20ల సిరీస్.. భారత జట్టులో పలు మార్పులు

భారత్, జింబాబ్వే మధ్య జులై 6 నుంచి 14 వరకు 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ జరగనుంది. ఈ సిరీస్ కోసం శుభ్‌మన్ గిల్ సారథ్యంలో బీసీసీఐ జట్టును ప్రకటించింది. అయితే, మొదటి రెండు టీ20ల కోసం భారత జట్టులో పలు మార్పులు చేశారు. సంజు శాంసన్, శివమ్ దూబె, యశస్వి జైస్వాల్ స్థానంలో సాయి సుదర్శన్, జితేశ్ శర్మ, హర్షిత్ రాణాలను తీసుకున్నారు. బెరిల్ హరికేన్ ప్రభావంతో రెండు రోజులుగా భారత ప్రపంచ కప్ బార్బడోస్‌లో చిక్కుకుపోయింది. అందులో శాంసన్, దూబె, యశస్వి ఉన్నారు. బార్బడోస్‌లో వాతావరణ పరిస్థితులు కాస్త మెరుగుపడడంతో టీమ్ఇండియా స్వదేశం రావడానికి బీసీసీఐ ప్రత్యేక విమానం ఏర్పాట్లు చేసినట్లు తెలిసింది. భారత కాలమానం ప్రకారం బుధవారం తెల్లవారుజామున 3.30 గంటలకు బార్బడోస్ నుంచి భారత్‌కు ప్రత్యేక విమానం బయలుదేరనుంది. అదేరోజు సాయంత్రం 7.45 గంటలకు దిల్లీకి ఆటగాళ్లు చేరుకోనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. జింబాబ్వేతో మూడో టీ20కి ముందు శాంసన్, దూబె, యశస్వి జట్టుతో కలవనున్నారు. మరోవైపు, ఈ ఐదు టీ20 సిరీస్ కోసం భారత జట్టు జింబాబ్వేకు బయల్దేరింది. వీవీఎస్ లక్ష్మణ్ కోచ్‌గా వ్యవహరించనున్నాడు. శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముకేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే, సాయి సుదర్శన్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్0, హర్షిత్ రాణా. శుభ్‌మన్ గిల్(కెప్టెన్), జైస్వాల్, రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రింకూ సింగ్, సంజు శాంసన్ (కీపర్), ధ్రువ్ జురెల్ (కీపర్), శివమ్ దూబె, రియాన్ పరాగ్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేశ్ ఖాన్, ఖలీల్ అహ్మద్, ముకేశ్ కుమార్, తుషార్ దేశ్‌పాండే.

## హిట్‌మ్యాన్‌తో కోహ్లీ ఫొటో..

టీ20 ప్రపంచ కప్ 2024 ఫైనల్‌లో భారత్ విజయం సాధించిన సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికాను ఓడించి 17 ఏళ్ల తర్వాత పొట్టి కప్‌ని మరోసారి సాధించింది టీమ్ఇండియా. మ్యాచ్ అనంతరం రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ భావోద్వేగానికి గురయ్యారు. అనంతరం కోహ్లీ వరల్డ్ కప్ ట్రోఫీని పట్టుకుని రోహిత్ శర్మ తో కలిసి ఫొటో దిగాడు. అప్పుడు రోహిత్ తన కుమార్తె సమైరాను భుజాలపైకి ఎత్తుకుని ఉన్నాడు. ఇద్దరు దిగ్గజాలు వరల్డ్ కప్‌తో ఒకే ఫ్రేమ్‌లో ఉన్న ఈ చిత్రం భారత క్రికెట్ చరిత్రలో మధుర జ్ఞాపకంగా నిలిచిపోతుంది. ఈ ఐకానిక్ ఫొటోను రోహిత్ శర్మ తల్లి పూర్ణిమ ఇన్‌స్టాలో పంచుకుంటూ హార్ట్ టచ్చింగ్ క్యాప్షన్‌ను జోడించింది. రోహిత్‌కు కోహ్లీని సోదరుడిగా పోల్చుతూ చేసిన ఈ పోస్టు వైరల్‌గా మారింది. ఆమె ఈ ఫొటోను పోస్ట్ చేస్తూ "టీ20 క్రికెట్ దిగ్గజాలు ప్రపంచకప్ సాధించడం సంతోషంగా ఉంది. భుజాలపై కుమార్తె, దేశం మొత్తం వెనకాల, పక్కనే సోదరుడు" అంటూ ప్రత్యేక క్యాప్షన్‌ను రాసుకొచ్చారు. విరాట్ కోహ్లీ నుంచి రోహిత్ కెప్టెన్సీ పగ్గాలు అందుకున్న తర్వాత వీరిద్దరి మధ్య దూరం పెరిగిందని వార్తలొచ్చాయి. కానీ, ఈ ఇద్దరు ఆటగాళ్లు ఒకరినొకరు ఎంతగా అభిమానిస్తారో చాలా సందర్భాల్లో నిరూపితమైంది.









IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR, ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.